


# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 124 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 11 నవంబర్ 2024 | వెల : 4/-




## దోపిడీదారుల భరతం పడతా

- లూటీ చేసిన సొమ్ములు కక్కిస్తాం
- ఇసుక మైనింగ్‌లో కోట్లాది రూపాయలను నేతలు దోచుకున్నారు
- ఆ సొమ్మంతా రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కక్కిస్తాం
- ఈ పోరాటాన్ని కోర్టుల ముందుంచుతామని, మీ సొమ్ము మీకే వెచ్చిసాం
- కాంగ్రెస్-జేఎంఎం కూటమి ఓబీసీల ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని చేస్తోంది
- ఉపకులాలను ఉసిగొలుపుతోంది
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

# పాలమూరుని అభివృద్ధి చేసుకోనివ్వండి

- పాలమూరు అభివృద్ధిని అడ్డుకోవాలని కొందరు చూస్తున్నారు
- గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పాలమూరుకు తీవ్ర అన్యాయం జరిగింది
- పాలమూరు ప్రజలు ఓట్లు వేస్తేనే కేసీఆర్ రెండు సార్లు సీఎం అయ్యారు
- పాలమూరు యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు వచ్చేలా కృషి
- తమ పరిశ్రమలో 2 వేల మందికి ఉద్యోగాలు ఇస్తామని అమర్‌రాజా సంస్థ హామీ ఇచ్చింది
- ఆయన దయతోనే సీఎం అయ్యాను
- అవి పూర్తి చేయకపోతే నన్ను క్షమించరు : రేవంత్ రెడ్డి
- కురుమూర్తిస్వామిని దర్శించుకుంటే తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నట్లే - పాలమూరు బిడ్డకు సీఎం అయ్యే
- అవకాశం వచ్చిందంటే అంతా ఆ స్వామి దయనే :



**మహబూబ్‌నగర్**

పాలమూరు అభివృద్ధిని అడ్డుకోవాలని కొందరు చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. తమ పాలనలోనైనా పాలమూరును అభివృద్ధి చేసుకోనివ్వండంటూ ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా సూచించారు. ఈ జిల్లా 12 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు, ఒక సీఎంను ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో పాలమూరు రుణం తీర్చుకుంటామని స్పష్టం చేశారు. ఆదివారం మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పాలమూరుకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు బిడ్డనై ఉండి.. ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే ప్రజలు తనను క్షమించరన్నారు. పాలమూరు ప్రజలు - మిగతా3లో



## సమగ్ర కుటుంబ సర్వేపై ఆందోళన వద్దు

- మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు
- సర్వే వల్ల సంక్షేమ పథకాల కోత ఉండదు, ఎవరు ఎలాంటి ఆందోళన చెందవద్దు
- సర్వే సమాచారం అంతా గోప్యంగా ఉంచబడుతుంది
- అన్ని రకాల అసమానతలు తొలగించేందుకే సర్వే

**సిద్దిపేట**

ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే తెలంగాణలో చరిత్మాత్మక ఘట్టమని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఏపీవ్యాప్తంగా 87 వేల మంది ఎన్యుమరేటర్లతో సర్వే కొనసాగుతుందని చెప్పారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఇవాళ(ఆదివారం) కుల గణన, సమగ్ర కుటుంబ సర్వేను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... సర్వే వల్ల సంక్షేమ పథకాల కోత ఉండదు, ఎవరు ఎలాంటి ఆందోళన చెందవద్దని అన్నారు. సర్వే సమాచారం అంతా గోప్యంగా ఉంచబడుతుందని, అన్ని రకాల అసమానతలు తొలగించేందుకే సర్వే చేపడుతున్నట్లు వివరించారు. హైదరాబాద్‌లో పలుచోట్ల కొందరు ఇబ్బందులు కలిగించారు, అది సరైనది కాదని అన్నారు. కేవలం కులాల జనాభా తెలుసుకునేందుకే ఈ సర్వే చేస్తున్నామని తెలిపారు. సర్వేలో అన్ని వర్గాల ప్రజలు భాగ స్వాములు కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 9వ తేదీ నుంచి - మిగతా3లో

### ప్రజా విజయోత్సవాలు కాదు..

## ప్రజా వంచన ఉత్సవాలు చేసుకోండి

- కాంగ్రెస్ ప్రభుత్వంపై బండి సంజయ్ సెటైర్లు
- కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులకు కనీస మద్దతు ధర దక్కలేదు.. బోనస్ రాలేదు
- పైగా తాలు, తరుగు, తేమ పేరుతో నష్టం జరిగింది



**కరీంనగర్**

ఏడాది పాలనపై కాంగ్రెస్ పార్టీ ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించడంపైనా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బండి సంజయ్ తనదైన శైలిలో సెటైర్లు వేశారు. ఏం సాధించారని ప్రజా విజయోత్సవాలు చేసుకుంటున్నారని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు అమలు చేశారని విజయోత్సవాలు చేసుకుంటున్నారా? నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, మహిళలకు తులం బంగారం, స్కూటీ, - మిగతా3లో

## జమ్ముకశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

- ఆర్మీ అధికారి మృతి, ముగ్గురు జవాన్లకు గాయాలు
- మరో ముగ్గురు కమాండోలు గాయపడినట్లు వెల్లడి
- ఆర్మీ జవాన్లు, ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్



# హామీలపై వెనక్కి తగ్గేదే లేదు

- కల్యాణలక్ష్మి కీలక అప్‌డేట్
- ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దిన తర్వాత కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు తులం బంగారం
- డిసెంబరు నాటికి మరో రూ.13 వేల కోట్ల రుణ మాఫీ
- కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి

**ఖమ్మం**

అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దిన తర్వాత కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు తులం బంగారం తప్పకుండా ఇస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఖమ్మం జిల్లా కూసుమంచిలో 61 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం రూ.7.19 లక్షల కోట్ల అప్పులు చేసిందని, వాటిని తీర్చుకుంటూనే సంక్షేమ పథకాలను - మిగతా3లో



# రైతుభరోసాపై సర్కార్ కసరత్తు!

- రైతులకు మరో గుడ్ న్యూస్..
- డిసెంబర్ చివరికి రైతుభరోసా కంప్లీట్ చేసేలా కసరత్తు
- ఏడెనిమిది ఎకరాల వరకు రైతు భరోసా ఇచ్చే చాన్స్
- ఇప్పటికే కేబినెట్ సబ్‌కమిటీలోనూ రైతు భరోసా మార్గదర్శకాలపై చర్చించారు
- కేవలం సాగులో ఉన్న భూములకే రైతు భరోసా ఇవ్వాలని చూస్తోంది.




3

వన్ ఇయర్ సెలబ్రేషన్స్‌కు కాంగ్రెస్ సర్కార్ గ్రాండ్‌గా ఏర్పాట్లు చేస్తోందా?.. మరో భారీ హామీని నెరవేర్చి గుడ్ ఇంప్రెషన్ కొట్టేసేందుకు సిద్ధమవుతోందా?.. ఇప్పటికే రుణమాఫీతో రికార్డ్ సృష్టించిన రేవంత్ ప్రభుత్వం.. రైతులకు మళ్లీ శుభవార్త చెప్పబోతోందా?.. ఆ హామీ నెరవేర్చి విపక్షాల ఆరోపణలకు కూడా చెక్ పెట్టేందుకూ స్కెచ్ వేస్తోందా?.. ఇంతకీ.. వన్ ఇయర్ సెలబ్రేషన్స్ వేళ రైతులకు రేవంత్ సర్కార్ ఇచ్చే గిఫ్ట్ ఏంటి?..

# లండన్ తర్వాత ముంబైలోనే ట్రాఫిక్

**ముంబై :** కాలం మారుతున్న కొద్దీ పట్టణాలు, నగరాల జనాభా పెరిగిపోతుంది. విద్య, ఉద్యోగం, వ్యాపారంతో పాటు ఇతర అవసరాకలు ఎక్కువ శాతం మంది గ్రామాల నుంచి పట్టణాలకు వస్తుంటారు. కొందరు ఇక్కడే నివాసం ఏర్పరుచుకోవడంతో ఇక్కడి జనాభా పెరిగిపోతుంది. ఈ నేపథ్యంలో రోడ్డు పై ప్రయాణించాలంటే ట్రాపిక్ కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ముఖ్యంగా గ్రేటర్ నగరాల్లో ఉదయం, సాయంత్రం కార్యాలయాకు వెళ్లాలంటే నరకంగా మారుతుంది. రోజురోజుకు వాహనాల సంఖ్య పెరగడంతో రోడ్లన్నీ ఖాళీ లేకుండా కనిపిస్తాయి. ఈ నేప్యంలో టామ్ టామ్ అనే సంస్థ ట్రాఫిక్ ఎక్కుగా ఉన్న నగరాలు ఏవో గుర్తించింది. ఈ సంస్థ చెప్పిన ప్రకారం ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న నగరాలు ఏవో తెలుసుకుందాం..ప్రపంచ వ్యాప్తంగా పట్టణాలు, నగరాలు అభివృద్ధి దిశలో పయనించినప్పుడు ట్రాఫిక్ కూడా పెరుగుతంది. వివిధ అవసరాల నిమిత్తం ప్రజలు సిటీలోకి వస్తుంటారు. కొందరు ఇక్కడే నివాసం ఉండడంతో జనాభా పెరిగిపోయి ట్రాఫిక్ పెరిగిపోతుంది. అయితే కొన్ని ప్రాంతాల్లో ఈ పరిస్థితిని గమనించి టామ్ టామ్ అత్యంత ట్రాఫిక్ రద్దీగా ఉండే నగరాలు ఏవో తెలిపింది. ఈ సంస్థ ప్రకారం ప్రపంచంలోనే అత్యంత ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న నగరంగా లండన్ గా గుర్తించారు. ఇక్కడ అత్యంత ఎక్కువ సమయంల ట్రాఫిక్ లోనే గడపాల్సి వస్తుంది. ఇక్కడ 10 కిలోమీటర్లు ప్రయాణించాలంటే 37 నిమిషాల 10 సెకండ్స్ సమయం పడుతుంది. అయితే భారత్ లో ఏ నగరాల్లో ఎంత ట్రాఫిక్ ఉందంటే?భారతదేశంలో అత్యంత ట్రాఫిక్ ఎక్కువగా ఉండే నగరాల్లో ముంబయ్ ఒకటి. భారతదేశ ఆర్థిక నగరంగా పిలవబడే ముంబయ్ కు రాకపోకలు సాగించేవారి సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. దీంతో ఇక్కడ ట్రాఫిక్ ఏర్పడుతుంది. ముంబయ్ లో 10 కిలోమీటర్లు ప్రయాణించాలంటే 21 మినిట్స్ 20 సెకెండ్స్



సమయం పడుతుంది. దీంతో అత్యంత ట్రాఫిక్ రద్దీగా ఉండే నగరాల్లో లండన్ 4వ స్థానంలో నిలిచింది.దేశంలో ముంబయ్ తరువాత అత్యంత ఎక్కువగా ట్రాఫిక్ ఉండే నగరం న్యూ ఢిల్లీగా పేరు తెచ్చుకుంది. దేశ రాజధాని అయిన న్యూఢిల్లీలలో కార్యాలయాలకు సంబంధించిన పనులు ఎక్కువగా ఉంటాయి. అందువల్ల ఉదయం ట్రాఫిక్ తీవ్రంగా ఉంటుంది. ఈ క్రమంలో న్యూఢిల్లీలో 10 కిలోమీటర్లు ప్రయాణం చేయాలంటే 21 నిమిషాల 40 సెకండ్స్ పడుతుంది. దీంతో ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న నగరాల్లో న్యూఢిల్లీ మూడో స్థానంలో నిలిచింది.ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న నగరాల్లో మహారాష్ట్రంలోని పూణె ఉంది. పారిశ్రామిక నగరంగా గుర్తింపు ఉన్న ఇక్కడ రోజురోజుకు జనాభా పెరిగిపోతుంది. ఈ క్రమంలో ట్రాఫిక్ కూడా విపరీతంగా మారుతంది. దీంతో పూణె నగరంలో ప్రయాణం చేయడం కష్టతంగా మారు తుంది. ఇక్కడ 10 కిలోమీటర్లు ప్రయాణం చేయాలంటే 27 నిమిషాల 50 సెకండ్స్ సమయం పడుతుంది.ఇక అత్యంత ఎక్కువగా ట్రాఫిక్ ఉన్న నగరంగా బెంగుళూరు నిలిచింది. ఇది దేశంలో నెంబర్ వన్ స్థానంలో.. ప్రపంచంలో 4వ స్థానంలో నిలిచించి. కార్పొరేట్ నగరంగా పేరున్న బెంగుళూరులో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఈ క్రమంలో ఇక్కడ 10 కిలోమీటర్లు ప్రయాణం చేయాలంటే 28 నిమిషాల 10 సెకండ్స్ సమయం పడుతుంది

# దోపిడీదారుల భరతం పడతా

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్–జేఎంఎం కూటమిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిప్పులు చెరిగారు. ఇసుక మైనింగ్‌లో కోట్లాది రూపాయలను నేతలు దోచుకున్నారని, వారి వద్ద కుప్పలుతెప్పలుగా నోట్ల కట్టలు బయటపడ్డాయని చెప్పారు. ఈ దోచుకున్న సొమ్మంతా ప్రజల సొమ్ము కాదా? అని ప్రశ్నించారు. ఆ సొమ్మంతా రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కక్కిస్తామని, అవినీతిపరులను కఠినంగా శిక్షిస్తామనని హామీ ఇచ్చారు. ఈ పోరాటాన్ని కోర్టుల ముందుంచుతామని, మీ సొమ్ము మీకే వెచ్చిస్తామని స్పష్టం చేశారు. జారా?ండ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బొకారోలో ఆదివారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని ప్రసంగిస్తూ, ప్రజల ఉత్సాహం చూస్తుంటే జారా?ండ్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు తథ్యమని తాను భరోసాగా చెబుతున్నానని అన్నారు.

**కలిసి ఉంటేనే...**

కాంగ్రెస్–జేఎంఎం కూటమి ఓబీసీల ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని చేస్తోందని, ఉపకులాలను ఉసిగొలుపుతోందని మోదీ ఆరోపించారు. ఛోటానగర్ ప్రాంతంలో 125 ఓబీసీ



ఉప కులాలు ఉన్నాయన్నారు. అంతా కలిసి ఉంటేనే అందరికీ క్షేమమని అన్నారు. 2004 నుంచి 2014 వరకూ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, సోనియాగాంధీ దీనికి సారథ్యం వహించారని గుర్తుచేస్తూ, పదేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం 80,000 కోట్లు జారా?ండ్‌కు కేటాయించిందని చెప్పారు. 2014లో మోదీకి కేంద్రంలో సేవ చేసే అవకాశం ఇచ్చిన తర్వాత గత పదేళ్లలో జారా?ండ్‌కు రూ.3 లక్షల కోట్లకు పైగా కేటాయించామని చెప్పారు. జారా?ండ్‌ను తామే ఏర్పాటు చేశామని, ఎక్కువ నిధులిచ్చాయమని, జారా?ండ్ అభివృద్ధి బాధ్యత తమ భుజస్కంధాలపై ఉందని చెప్పారు.

**ఒక్క బటన్ నొక్కితే చాలు...**

ప్రజల సొమ్ము ప్రజలకే ఖర్చుపెట్టాలని, అతి ప్రజల హక్కు అని, వారికి పిల్లల భవిష్యత్తుకు సంబంధించిన హక్కు అని మోదీ అన్నారు. గతంలో కేంద్రం పంపిన నిధులు దారిమళ్లడం, అవినీతి చోటుచేసుకోవడం జరిగేదని, లూటీలు చేసే వాళ్లు ప్రతిచోట ఉన్నారని చెప్పారు. దీనిని అడ్డుకునేందుకే టెక్నాలజీని తెచ్చామని, ఢిల్లీలో ఒక బటన్ నొక్కితే నిధులు లబ్ధిదారుల ఫోన్లకు నేరుగా జమ అవుతాయని చెప్పారు. అధునాతన బొకారో రైల్వే స్టేషన్?ను త్వరలోనే ప్రజలు చూస్తారని అన్నారు. కాగా, ర్యాలీ అనంతరం 5.30 గంటలకు ఓటీసీ గ్రౌండ్ నుంచి న్యూ మార్కెట్ చౌక్ వరకూ జరిగే రోడ్ షోలో మోదీ పాల్గొంటున్నారు. జారా?ండ్ అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతలుగా నవంబర్ 13, నవంబర్ 20న జరుగనున్నారు. నవంబర్ 23న కౌంటింగ్ జరుగుతుంది.

# అరిజోనాలో ట్రంప్ హవా..
# ఏడు స్వింగ్ స్టేట్స్‌లోనూ జయభేరి

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ రికార్డు విజయం సాధించిన విషయం తెలిసిందే. ఆదేశ 132 ఏండ్ల చరిత్రలో నాలుగేండ్ల విరామం తర్వాత తిరిగి ప్రెసిడెంట్ కాబోతున్న రెండో వ్యక్తిగా ఇప్పటికే చరిత్ర సృష్టించారు. రిపబ్లికన్ పార్టీ తరఫున బరిలోకి దిగిన ట్రంప్ చివరి లెక్కింపు జరిగిన అరిజోనా రాష్ట్రంలోనూ పైచేయి సాధించారు. అంతేకాదు ఏకంగా ఏడు స్వింగ్ స్టేట్స్‌లోనూ ఆయన జయభేరి మోగించారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో చివరి ఫలితం కూడా ట్రంప్ వశమైంది. గ్రాండ్ కానియన్ స్టేట్ అయిన అరిజోనాలో 11 ఎలక్టోరల్ ఓట్లు ఉండగా ట్రంప్ కైవసం చేసకున్నారు. దాంతో, అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ 312 ఎలక్టోరల్ ఓట్లు కొల్లగొట్టగా.. డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి కమలా హ్యారిస్ 226 ఎలక్టోరల్ ఓట్లకే పరిమితం అయింది. ఈసారి అంచనాలకు మించి స్వింగ్ స్టేట్స్‌లో ట్రంప్ హవా కొనసాగింది. ఈ స్టేట్స్‌లో ప్రధానమైన పెన్సిల్వేనియా,



మిచిగాన్, విస్కాన్సిన్‌తో గెలుపొంది ఇప్పటికే స్పష్టమైన ఆధిక్యం సాధించిన ట్రంప్ అరిజోనాలోనూ విజయంతో తన ప్రాబల్యాన్ని చాటారు.

**20న ప్రమాణ స్వీకారం**

అమెరికాకు రెండో దఫా అధ్యక్షుడిగా ట్రంప్ వచ్చే ఏడాది జనవరి 20వ తేదీన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. వాషింగ్టన్‌లోని క్యాపిటల్ హిల్‌లో ఆయన యూఎస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. 2016లో జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన రిపబ్లికన్ పార్టీ తరఫున ట్రంప్ తొలిసారి అమెరికా అధ్యక్ష పీఠం అధిరోహించారు. అయితే.. నాలుగేండ్ల తర్వాత డెమొక్రాటిక్ అభ్యర్థి జో బైడెన్ చేతిలో ఓటమి పాలైన ట్రంప్ ఈసారి ప్రచారంలో దూకుడు కొనసాగించారు. బైడెన్ వైదొలగడంతో రేసులోకి వచ్చిన కమలా హ్యారిస్‌కు దీటుగా ప్రసంగాలు చేస్తూ.. డిబేట్‌లోనూ ఆమెపై ట్రంప్ పైచేయి సాధించారు. అమెరికన్లకే తొలి ప్రాధాన్యం ఇస్తాను, యుద్ధాలను ఆపేస్తాను, వలసలను అడ్డుకుంటాను.. అనే నినాదాలతో బరిలోకి దిగిన ట్రంప్ ఎన్నికల్లో కనీవినీ ఎరుగని విధంగా జయభేరి మోగించారు.

# మహారాష్ట్ర ఎన్నికలు.. మహా వికాస్ అఘాడి మేనిఫెస్టో ఇదే

**ముంబై:** మహారాష్ట్ర ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీలు ప్రచార కార్యక్రమాలను మరింత ఉధృతం చేశాయి. పోటాపోటీగా మేనిఫెస్టోలను కూడా విడుదల చేశాయి. ఇవాళ ఉదయం బీజేపీ సారథ్యంలోని కూటమి మేనిఫెస్టో విడుదల చేయగా.. కొద్దిసేపటికే ప్రతిపక్ష కూటమి మహా వికాస్ అఘాడి కూడా మేనిఫెస్టోని ప్రకటించింది. తమ కూటమి అధికారంలోకి వస్తే మహారాష్ట్రలో కుల గణనను అమలు చేస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుతం 50 శాతంగా ఉన్న రిజర్వేషన్ పరిమితిని పెంచుతామని ప్రకటించారు. కూటమి ఎన్నికల మేనిఫెస్టోను ఖర్గే విడుదల చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. “మహారాష్ట్రలో కుల గణన చేపడతాం. తమిళ నాడు తరహాలో 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని పెంచుతాం. కుల గణన ప్రజల మధ్య విభజన తీసుకురావడానికి కాదు. వివిధ వర్గాలకు చెందిన వారు మరింత ప్రయోజనాలను పొందేలా చూడడమే దీని ముఖ్య ఉద్దేశం” అని ఖర్గే పేర్కొన్నారు. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని శూన్యంగా చూపించారంటూ ఇటీవల ప్రధాని మోదీ చేసిన విమర్శలపై ఖర్గే ఘాటుగా స్పందించారు. నరేంద్ర మోదీ ఒక అబద్ధాల రారాజు అని ఆయన అభివర్ణించారు.

**మేనిఫెస్టో ఇదే..**

మహా వికాస్ అఘాడి ప్రకటించిన మేనిఫెస్టోలో వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి, ఆరోగ్యం వంటి రంగాలకు సంబంధించి ప్రధానంగా 5 హామీలు ఉన్నాయి. “మహారాష్ట్ర అభివృద్ధి కోసం మాకు ఐదు స్తంభాలు ఉన్నాయి. మా ఐదు హామీలు రాష్ట్రంలోని కుటుంబాల అభ్యున్నతికి దోహదపడతాయి. ప్రతి కుటుంబానికి ఏడాదికి దాదాపు



రూ.3.5 లక్షల ప్రయోజనాలు లభిస్తాయి” అని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. మహాలక్ష్మి యోజన కింద మహిళలకు ప్రతి నెలా ప్రకటించారు. రాజస్థాన్‌లో మాదిరిగా రూ.25 లక్షల ఆరోగ్య బీమా పథకాన్ని మహారాష్ట్రలో అమలు చేస్తామని ఖర్గే తెలిపారు. ఉచితంగా వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు.

**రైతు రుణ మాఫీ..**

రైతులకు రూ.3 లక్షల వరకు వ్యవసాయ రుణ మాఫీ చేస్తామని మహా వికాస్ అఘాడీ హామీ ఇచ్చింది. కాగా రూ.3 లక్షలకు పైగా రుణాలను చెల్లించే రైతులకు రూ.50,000 సాయం అందిస్తామని తెలిపింది. నిరుద్యోగుల విషయానికి వస్తే గ్రాడ్యుయేట్ లేదా డిప్లొమా చదవిన నిరుద్యోగ యువకులకు నెలకు రూ.4,000 ఇస్తామని ప్రకటించారు.

## జమ్ముకశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

**శ్రీనగర్:** ఆర్మీ జవాన్లు, ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ సంఘటనలో ఒక ఆర్మీ అధికారి మరణించగా ముగ్గురు జవాన్లు గాయపడ్డారు. జమ్ముకశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మారుమూల అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులు, ఆర్మీ జవాన్ల మధ్య కాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో 2 పారా (స్పెషల్ ఫోర్సెస్)కు చెందిన జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ (జేసీవో) నాయబ్ సుబేదార్ రాకేష్ కుమార్ మరణించినట్లు ఆర్మీ వైట్ నైట్ కార్ప్స్ తెలిపింది. మరో ముగ్గురు కమాండోలు గాయపడినట్లు పేర్కొంది. కిష్త్వార్‌లో చేపట్టిన మిలిటరీ ఆపరేషన్‌లో భాగమైన నాయబ్ సుబేదార్ రాకేష్ కుమార్ ఎంతో ధైర్యంతో ఉగ్రవాదులతో పోరాడి అమరుడైనట్లు వైట్ నైట్ కార్ప్స్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ వెల్లడించింది. ఈ దుఃఖ సమయంలో ఆయన కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొంది. కాగా, ఇద్దరు విలేజ్ డిఫెన్స్ గార్డులైన నజీర్ అహ్మద్, కుల్దీప్ కుమార్‌ను ఉగ్రవాదులు కాల్చి చంపారు. దీంతో జమ్ముకశ్మీర్ పోలీసులు, ఆర్మీ సంయుక్తంగా కిష్త్వార్ అడవులలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. అక్కడ దాక్కున్న ఉగ్రవాదులు వారిపై కాల్పులు జరుపుడంతో ఎదురుకాల్పులు జరిపారు. ఈ ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతున్నట్లు ఆర్మీ వర్గాలు తెలిపాయి.

## పరారీలో తమిళ నటి కస్తూరి..
## ఫోన్ స్విచ్చాఫ్.. ఇంటికి తాళం..!

తెలుగు వారిని కించపరిచే వ్యాఖ్యలు చేసిన తమిళ నటి కస్తూరి పరారీలో ఉన్నారు. ఆమె ఫోన్ కూడా స్విచ్ఛాఫ్ చేసి ఉంది. ఇంటికి తాళం వేసింది. దాంతో ఈ కేసులో కస్తూరికి సమన్‌లు ఇవ్వడం పోలీసులకు కష్టంగా మారింది. కొద్ది రోజుల క్రితం నటి కస్తూరి తెలుగువారిపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఓ రాజకీయ సభలో ఆమె తెలుగు వారిని కించపరుస్తూ మాట్లాడారు. ఆమె వ్యాఖ్యలపై తెలుగు సంఘాలు మండిపడ్డాయి. దాంతో ఆమె తన తప్పును సరిదిద్దుకునే ప్రయత్నం చేశారు. తాను తెలుగు వారిని కించపరిచే ఉద్దేశంతో ఆ వ్యాఖ్యలు చేయలేదని ప్రకటించారు. అయినా ఫలితం లేకుండా పోయింది. మూడు రోజుల క్రితం కస్తూరిపై చెన్నైలో ఇదే విషయమై కేసులు నమోదయ్యాయి. ఈ మేరకు ఆమెకు సమన్‌లు అందజేసేందుకు పోలీసులు ఇంటికి వెళ్లారు. ఇంటికి తాళం వేసి ఉండటంతో ఫోన్ చేశారు. ఫోన్ కూడా స్విచ్ఛాఫ్ వచ్చింది. దాంతో నటి కస్తూరి పారిపోయారన్న ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఆమె ఎక్కడుందనే విషయంలో స్పష్టమైన సమాచారం లేదు. అన్నమయ్య సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన కస్తూరి ఆ తర్వాత పలు సినిమాల్లో నటించారు. ఓ తెలుగు సీరియల్‌లోనూ లీడ్ రోల్ పోషించి మంచి గుర్తింపు పొందారు. అందుకే తెలుగులో అవకాశాలు పొందుతూ తెలుగు వారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడమేంటని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల నటి కస్తూరీ ఓ రాజకీయ సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె.. ‘తమిళనాడులో అంతఃపుర మహిళలకు సేవ చేసేందుకు తెలుగువారు వచ్చేవారు’ అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి.

## రష్యా రాజధాని మాస్కోపై ఉక్రెయిన్ దాడి

రష్యా–ఉక్రెయిన్ యుద్ధంలో గత కొన్నిరోజులుగా ఇరు దేశాలు పరస్పరం డ్రోన్ల దాడులు చేసుకుంటున్నాయి. తాజాగా, ఉక్రెయిన్ ఏకంగా 34 డ్రోన్లతో రష్యా రాజధాని మాస్కో నగరంపై దాడి చేసింది. అయితే, ఉక్రెయిన్ డ్రోన్లను కూల్చివేశామని రష్యా సైన్యం ప్రకటించింది. మాస్కో దిశగా వస్తున్న 34 డ్రోన్లను కూల్చివేశామని, ఇతర ప్రాంతాల్లో మరో 36 డ్రోన్లను కూల్చివేశామని వెల్లడించింది. ఉక్రెయిన్ డ్రోన్ దాడుల నేపథ్యంలో, మాస్కో నగరంలోని మూడు ఎయిర్ పోర్టులకు వచ్చే విమానాలను దారి మళ్లించారు. 2022లో యుద్ధం మొదలయ్యాక రష్యా రాజధానిపై ఉక్రెయిన్ జరిపిన దాడుల్లో ఇదే పెద్దది. కాగా, ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్ స్కీ స్పందిస్తూ... రష్యా ఇటీవల తమ దేశంపై 145 డ్రోన్లతో దాడి చేసిందని ఆరోపించారు.

## మహారాష్ట్ర తదుపరి సీఎం షిండే కాదా?..
## అమిత్‌షా ఏమన్నారంటే



**ముంబై:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి ప్రభుత్వం తిరిగి గెలిస్తే పగ్గాలు చేపట్టే ముఖ్యమంత్రి ఎవరు? దీనిపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఆదివారంనాడిక్కడ ఎన్నికల మేనిఫెస్టో విడుదల అనంతరం మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. మహాయుతి ప్రభుత్వం పూర్తి మెజారిటీతో తిరిగి అధికారంలోకి వస్తుందని, ఎన్నికల అనంతరం భాగస్వామ్య పార్టీలు సమావేశమై తదుపరి ముఖ్యమంత్రి ఎవరనే దానిపై నిర్ణయం తీసుకుంటాయని చెప్పారు. భాగస్వామ్య పార్టీలైన బీజేపీ, ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన, ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ సారథ్యంలోని ఎన్‌సీపీ తమతమ మేనిఫెస్టోలను విడుదల చేశాయని, ఎన్నికల అనంతరం మూడు పార్టీలకు చెందిన మంత్రులతో కమిటీ ఏర్పాటు చేసి హామీల ప్రాధ్యాన్యతా క్రమాన్ని నిర్ధారిస్తుందని అమిత్‌షా తెలిపారు. ప్రస్తుతానికి ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేనే అని, ఎన్నికల అనంతరం మూడు పార్టీలు సమావేశమై సీఎంను నిర్ణయిస్తారని చెప్పారు. ఉద్ధవ్ థాకరే శివసేన, శరద్ పవార్ ఎన్‌సీపీ చీలిపోవడానికి కారణం వివరిస్తూ, ఏక్‌నాథ్ షిండేకు బదులుగా ఉద్ధవ్ థాకరే తన కుమారుడికి ప్రాధాన్యత నిచ్చారని, అజిత్ పవార్‌కు బదులు తన కుమార్తెకు శరద్ పవార్ ప్రాధాన్యతనిచ్చారని చెప్పారు. కుటుంబాలకు ప్రాధాన్యం ఇవ్వడం వల్లే ఆ పార్టీల్లో చీలిక వచ్చిందేకానీ, బీజేపీ కారణంకాదన్నారు. అన్నారు. కుటుంబ పాలనకు బీజేపీ వ్యతిరేకమని స్పష్టం చేశారు. రిజర్వేషన్లను బీజేపీ బలహీనపరుస్తోందంటూ విపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో ఎంతమాత్రం నిజం లేదన్నారు. ఓబీసీలకు రిజర్వేషన్లను మోదీ ప్రభుత్వం కల్పించిందని, తాము రిజర్వేషన్లను పటిష్టం చేశామని చెప్పారు. కులాల పరంగా దేశాన్ని విడకొట్టేందుకే కాంగ్రెస్ కుల రాజకీయాలు పాల్పడుతోందని ఎద్దేవా చేశారు. ఎంవీఏ హయాంలో పెట్టుబడుల విషయంలో మహారాష్ట్ర వెనుకబడిందనే వాదనను అమిత్‌షా తోసిపుచ్చారు. ఎంవీఏ హయాంలో గత రెండేళ్లలో ఎఫ్‌డీఐల పరంగా రాష్ట్రం 4వ స్థానంలో ఉందని, అత్యధిక ఎఫ్‌డీఐలు రాష్ట్రానికి వచ్చాయని చెప్పారు.

## కాంగ్రెస్‌కు షాక్.. ఆప్‌లో చేరిన సీనియర్ నేత

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. సీనియర్ నేత ఆ పార్టీని వీడారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)లో చేరారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరుగనున్నాయి. అయితే దీనికి ముందు కాంగ్రెస్ సీనియర్ నేత మతీన్ అహ్మద్ ఆ పార్టీకి షాక్ ఇచ్చారు. 1993 నుంచి



2013 వరకు ఢిల్లీలోని సీలంపూర్ స్థానం నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయన ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీలంపూర్ స్థానం నుంచి ఆప్ తరుపున ఆయన పోటీ చేయనున్నట్లు తెలుస్తున్నది. కాగా, మతీన్ అహ్మద్ ఆప్‌లో చేరడాన్ని అరవింద్ కేజ్రీవాల్ స్వాగతించారు. ఆలస్యమైనప్పటికీ ఆయన సరైన పార్టీలో చేరారని అన్నారు. ఢిల్లీ రాజకీయాల్లో ఆయన ప్రముఖమైన వ్యక్తి అని కొనియాడారు. మరోవైపు మతీన్ అహ్మద్ కుమారుడు చౌదరి జుబేర్ అహ్మద్, ఆయన భార్య, కాంగ్రెస్ కౌన్సిలర్ అయిన షగుఫ్తా చౌదరి అక్టోబర్‌లో అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు.

# ప్రజా విజయోత్సవాలు కాదు.. ప్రజా వంచన ఉత్సవాలు చేసుకోండి

-మొదటిపేజీ తరువాయి

నెలనెలా రూ.2500 లు ఇచ్చారని విజయోత్సవాలు చేసుకుంటారా? వృద్ధులకు రూ.4 వేల ఆసరా పెన్షన్ ఇచ్చారని చేసుకుంటారా? పేదలకు ఇండ్లు ఇచ్చారని చేసుకుంటారా? దేనికోసం విజయోత్సవాలు అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బండి సంజయ్ ప్రశ్నించారు. అవన్నీ ఇచ్చాక ఉత్సవాలు చేసుకోవాలని హితవు పలికారు. ఇప్పుడు మీరు చేసుకోవాల్సింది విజయోత్సవాలు కాదు నమ్మించి ప్రజలను మోసం చేసిందుకు 'ప్రజా వంచన' ఉత్సవాలు చేసుకోండని ధ్వజమెత్తారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కొత్తగట్టు వద్ద బీజేపీ నాయకులతో కలిసి కొనుగోలు కేంద్రాలను బండి సంజయ్ సందర్శించారు. వడ్ల కొనుగోలులో రైతులు పడుతున్న ఇబ్బందులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ పైసలివ్వకుండా తప్పించుకోవడానికి వడ్ల కొనుగోలు చేయకుండా జాప్యం చేస్తోందని మండిపడ్డారు. బ్రోకర్ల నుంచి కమీషన్లు దండుకునేందుకు రాష్ట్ర రైతుల ప్రయోజనాలను బలి పెడుతున్నారని ధ్వజమెత్తారు. వడ్ల పైసలన్నీ మిత్తీతో సహా కేంద్రమే చెల్లిస్తోందని.. అయినప్పటికీ వడ్లు కొనివ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన నొప్పి ఏందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులకు కనీస మద్దతు ధర దక్కలేదని.. బోనస్ రాలేదని బండి సంజయ్ అన్నారు. పైగా తాలు, తరుగు, తేమ పేరుతో నష్టం జరిగిందన్నారు. ఇక మీరు రైతులను ఆదుకున్నదెక్కడ అని ప్రశ్నించారు. ఇదేనా రైతు ప్రభుత్వమంటే%ా% ఇదేనా ఇందిరమ్మ పాలన అని మండిపడ్డారు. రైతులను అరిగోసపెట్టి దోచుకోవడమేనా కాంగ్రెస్ పాలనంటే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో 95 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు



పండిస్తే%ా% బహిరంగ మార్కెట్ అవసరాలకు 40 లక్షల వడ్లు పోతే, మిగిలిన 55 లక్షల మెట్రిక్ టన్నుల వడ్ల కొనుగోలుకు సంబంధించి పైసలన్నీ చెల్లించేందుకు కూడా కేంద్రం సిద్ధంగా ఉందని తెలిపారు. చివరకు వడ్ల కొనుగోలు కోసం రాష్ట్ర ప్రభుత్వం బయట నుంచి అప్పు తీసుకుంటే%ా% ఆ డబ్బులకు వడ్డీ కూడా కేంద్రమే చెల్లిస్తోందని.. అయినా ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏం మాయరోగం అని నిలదీశారు. ఎందుకు సకాలంలో వడ్లు కొనకుండా రైతులను అరిగోస పెడుతోందని ప్రశ్నించారు. సకాలంలో వడ్లు కొంటే బోనస్ ఇయ్యాలి. దానికి 2,500 కోట్లు కావాలి. ఇంతా చేస్తే మిగిలేదేమీ ఉండదు. అలా కాకుండా కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వడ్లను బ్రోకర్లు కొనేదాకా ఎదురు చూస్తే కోట్లకు కోట్లు కమీషన్లు దండుకోవచ్చు%ా% బోనస్ భారం నుంచి తగ్గించుకోవచ్చు%ా% ఇదీ కాంగ్రెస్ కుట్ర అని బయటపెట్టారు. బోనస్ ఇవ్వకుండా తప్పించుకోవడానికి, కమీషన్లు దండుకోవడానికి రైతుల ప్రయోజనాలను బలి పెడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు వడ్లన్నీ కొనాల్సిందేనని.. బోనస్ చెల్లించాల్సిందేనని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై వారోత్సవాలు నిర్వహిస్తాం

ఏం చేశారని కాంగ్రెస్ పార్టీ విజయోత్సవాలు చేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. తాము కూడా కాంగ్రెస్ పరిపాలన వైఫల్య వారోత్సవాలను నిర్వహిస్తామని తెలిపారు. హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి బాంబుల శాఖ ఇవ్వాలని ఎద్దేవా చేశారు. %సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్ర వెళ్లి అబద్ధాలు, హౌలా మాటలు మాట్లాడుతున్నారని కేటీఆర్ అన్నారు. ఎవని అయ్యా సొమ్ము అని అబద్ధాలతో ఫుల్ పేజీ యాడ్లు వేస్తున్నాడని విమర్శించారు. సరిగ్గా సంవత్సరం కింద ఇదే రోజు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ పార్టీ బీసీలకు అనేక హామీలు ఇచ్చిందని తెలిపారు. ఆడపిల్లల ఓట్ల కోసం బలహీన వర్గాల ఓట్ల కోసం దొంగ హామీలను ఇచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్క బీసీ డిక్లరేషన్ హామీ అయినా అమలు చేసిందా అని నిలదీశారు. కొత్త పథకాల విషయం దేవుడెరుగు.. ఉన్న వాటిని కూడా కాంగ్రెస్ ఎత్తేసిందని తెలిపారు.

### వెనుకబడిన వర్గాలకు కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచింది

కాంగ్రెస్ ప్రభుత్వం వెనకబడిన వర్గాలకు వెన్నుపోటు పొడిచిందని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేతి వృత్తులకు చేయూతనిస్తూ బలహీన వర్గాలకు విద్య, వృత్తి లాంటి అన్ని అవకాశాల్లో ఆసరాగా నిలిచిందని అన్నారు. పథకాలన్నింటికీ పాతర వేసిన పాపాత్ములు కాంగ్రెస్ నాయకులు అని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు తర్వాత బీసీల కోసం బీసీ బంధు ప్రవేశపెట్టింది.. కానీ రేవంత్ రెడ్డి రాగానే బీసీ బంధు, రైతుబంధు, దళిత బంధు ఇలా అన్ని బంద్ అయినయని అన్నారు. కులగణన కచ్చితంగా చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. కులగణన పూర్తయిన తర్వాతనే, 42% రిజర్వేషన్ ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రధాన ప్రతిపక్షంగా బహుజన వర్గాల తరఫున ప్రభుత్వం ముందు ఉంచుతున్నామని అన్నారు.

### ఒక్క బీసీ బిడ్డకు అయినా రుణం ఇచ్చారా

ఆరు నెలల్లో స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పి ఏడాది దాటిన అమలు చేయలేదని కేటీఆర్ అన్నారు. 42శాతం రిజర్వేషన్లు అమలు అయినంకనే ఎన్నికలు పెట్టాలని ఇంటికి వచ్చే ప్రభుత్వాధికారులను, కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను ప్రజలు నిలదీయాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రజలకు ఉందని తెలిపారు. సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వం,



ప్రభుత్వాధికారులపై ఉన్నదని అన్నారు. రేవంత్ రెడ్డి బీసీల కోసం ఇచ్చిన హామీలపైన, ఇచ్చిన ఆరు గ్యారెంటీ అమలు పైన ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ బృందం తమిళనాడులో పర్యటించి అక్కడ బీసీలకు అమలువుతున్న రిజర్వేషన్లను అధ్యయనం చేసిందని కేటీఆర్ తెలిపారు. చిత్తశుద్ధి ఉంటే తమిళనాడు మాదిరి తెలంగాణలో కూడా చేయవచ్చు అని పార్టీ బృందం చెప్పిందని పేర్కొన్నారు. మూడు లక్షల రూపాయల ఆదాయమున్న ప్రతి బీసీ కుటుంబానికి పూర్తి ఫీజు రీయంబర్స్‌మెంట్ ఎక్కడ పోయిందని ప్రశ్నించారు. ప్రతి మండలంలో ఒక గురుకులం అన్నారు. ఎక్కడికి పోయిందని నిలదీశారు. ప్రతి జిల్లా కేంద్రంలో బీసీ గురుకుల డిగ్రీ కాలేజ్ అన్నారని.. బీసీలకు 10 లక్షల వడ్డీ లేని రుణమిస్తా అని చెప్పారని.. ఒక్క బీసీ బిడ్డకు అయినా రుణం ఇచ్చారా అని ప్రశ్నించారు.

### రేవంత్ రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలి

ఐదేళ్లలో బీసీల సంక్షేమ కోసం సంవత్సరానికి 20 వేల కోట్ల చొప్పున ఐదు సంవత్సరాలలో లక్ష కోట్లు ఖర్చుపెడతామని చెప్పారని అన్నారు. కేవలం 8 వేల కోట్ల రూపాయలు మాత్రమే బడ్జెట్‌లో కేటాయించారని.. అందులో ఎంత ఖర్చు పెడతారో ఎవరికీ తెలియదని చెప్పారు. బీసీల కోసం లక్ష కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం ప్రారంభించనందుకు రేవంత్ రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కాంట్రాక్టులో 42 శాతం బీసీలకు ఇస్తామని చెప్పి మాట తప్పినందుకు రేవంత్ రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలన్నారు.

### కొత్త మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తా అంటే ఎవరు నమ్ముతారు

సర్పంచ్ లకు పెండింగ్ లో ఉన్న బకాయిలు వెంటనే చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. బీసీ వెల్ఫేర్ శాఖతోపాటు ఎంబీసీలకు మరొక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తానని అన్నారని తెలిపారు. ఉన్న మంత్రులనే నింపుకోలేని అసమర్థుడు రేవంత్ రెడ్డి%ా% కొత్త మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తా అంటే ఎవరు నమ్ముతారని ప్రశ్నించారు. రాష్ట్రానికి అవసరం ఉన్న 18 మందిని నింపుకోలేని చేతకానివాడు రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. అన్ని జిల్లా కేంద్రాల్లో 50 కోట్లతో బీసీ కన్వెన్షన్ హాల్ ఏర్పాటు చేస్తానని అన్నారని, ఒక్కదానికైనా కనీసం పని మొదలైందా అని ప్రశ్నించారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేరిట బీసీ ఐక్యత భవనాలు ఏర్పాటు చేస్తామన్నారని.. అది ఏమైందని నిలదీశారు. చేతివృత్తుల వారికి 50 ఏళ్లకే పెన్షన్లు ఇచ్చి.. అందరికీ 4000 ఇస్తా అన్నావ్%ా% కొత్త పెన్షన్లు వదిలేసి ఉన్న పెన్షన్లు కూడా సరిగా ఇస్తలేరు. వాళ్లందరికీ క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ తరఫున డిమాండ్ చేశారు. ముదిరాజ్‌లను బీసీ–డీ నుంచి బీసీ–ఏ కి మారుస్తానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. 100 రోజుల్లో గొల్ల కురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీ అని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. ముదిరాజులకు, గొల్ల కురుమలకు రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గౌడన్నలకు 5 ఎకరాలు భూమి ఈత వనాల కోసం ఇస్తామన్నారు.. ఏమైందన్నారు. పద్మశాలీలకు మెగా పవర్ లూమ్ ఇస్తా అన్నావ్.. నేతన్నలను ఆత్మహత్యల పాలు చేస్తున్నవని మండిపడ్డారు.

బీసీ డిక్లరేషన్ పేరిట బలహీన వర్గాలకు బలమైన వెన్నుపోటు పొడిచింది కాంగ్రెస్ ప్రభుత్వం అని కేటీఆర్ అన్నారు. బీసీలకు సబ్ ప్లాన్ ఇస్తామని చెప్పినవ్. ఇప్పటి దాకా ఆ అంశం ఏమైందని ప్రశ్నించారు. బీసీలను మోసం చేసేందుకు మాత్రమే బీసీ డిక్లరేషన్ వాడుకున్న రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని బీసీలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. దళిత బంధు నిధులు ఇవ్వాలని అడిగితే మా ఎమ్మెల్యేల పైన దాడులు చేస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఆర్థిక భరోసా కార్యక్రమం వెంటనే ప్రారంభించాలని తెలిపారు.

### డిక్లరేషన్లన్నీ పాములై రేవంత్ మెడలో పడతాయి

ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని కేటీఆర్ అన్నారు. ధాన్యానికి రూ. 500 బోనస్ ఇస్తానని చెప్పి మాట తప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్దాల ముఖ్యమంత్రిని తెలంగాణ రాష్ట్ర సమితి తరఫున అడుగుతూనే ఉంటామని.. నిలదీస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన డిక్లరేషన్లన్నింటిపైనా ప్రశ్నిస్తూనే ఉంటామని తెలిపారు. డిక్లరేషన్లన్నీ పాములై రేవంత్ మెడలో పడతాయని పేర్కొన్నారు. అన్ని డిక్లరేషన్లు అమలయ్యేదాకా రేవంత్ ను వదిలిపెట్టమని హెచ్చరించారు. మేము చేసిన పనులు మీరు చేసినట్టు చెప్పుకుంటే ప్రజలు కాంగ్రెస్ నాయకుల బట్టలు ఊడదీసి కొడతారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై కూడా మేము వైఫల్యాల వారోత్సవాలను నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

## రైతుభరోసాపై సర్కార్ కసరత్తు!

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తుండడంతో భారీ ప్రణాళికలకు సిద్ధమవుతోంది. ఈ నెల 14 నుంచి.. రేవంత్‌రెడ్డి సీఎంగా ప్రమాణం స్వీకారం చేసిన డిసెంబర్ 9 వరకు ప్రజా విజయోత్సవాలు నిర్వహించేందుకు ప్లాన్ చేస్తోంది. 26రోజుల పాటు భారీగా ఉత్సవాలు నిర్వహించి ఏడాదిగా ఏం చేశారు.. ఏం ఇచ్చారు.. అని పదేపదే ప్రశ్నిస్తున్నవాళ్లకు ధీటైన సమాధానం ఇచ్చేందుకు రెడీ అవుతోంది. దానిలో భాగంగానే.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మరో మహత్తర కార్యక్రమాన్ని కంప్లీట్ చేసి.. అందరి చూపు తన వైపు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఏడాది కాలంలో ఎన్నో పథకాలు అమలు చేశామని చెప్తున్న సీఎం రేవంత్.. ప్రధానమైన రైతు రుణమాఫీ కూడా నెరవేర్చామంటున్నారు. దాదాపు 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రుణాలు మాఫీ చేసినట్లు వెల్లడించారు. మరో 13 వేల కోట్లు త్వరలోనే రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ఇప్పటికే ప్రకటించారు.

### డిసెంబర్ చివరికి రైతుభరోసా కంప్లీట్ చేసేలా కసరత్తు

ఇక.. ఇంత చేసినా రైతుల విషయంలో ఓ అపవాదు వెంటాడుతోందని రేవంత్ ప్రభుత్వం గుర్తించింది. అదే రైతు భరోసా.. గత ప్రభుత్వం ఇచ్చిన 10వేల రైతు బంధును.. రైతుభరోసాగా హామీ ఇచ్చింది కాంగ్రెస్. అధికారంలోకి వస్తే 15వేలు ఇస్తామని చెప్పింది. కానీ.. ఏడాది గడిచినా ఇవ్వడంలేదని విపక్షాలు పెద్దయెత్తున ఆరోపణలు చేస్తున్నాయి. రైతులు కూడా వెయ్యికళ్లతో ఎదురుచూస్తున్నారు. దాంతో.. ఏడాది పాలన పూర్తవుతున్న వేళ ఎలాగైనా రైతు భరోసా హామీని నెరవేర్చాలని భావిస్తోంది రేవంత్ సర్కార్. దీనికి సంబంధించి కసరత్తు ప్రారంభించి.. రైతు భరోసా నిధుల సర్దుబాటుకు ఆర్థిక శాఖను కూడా ఆదేశించారు సీఎం రేవంత్‌రెడ్డి. ప్రజా విజయోత్సవాల్లో భాగంగా.. ఒక ఎకరా నుంచి మొదలు పెట్టి.. డిసెంబర్ చివరి నాటికి రైతుభరోసా కంప్లీట్ చేయాలని నిర్ణయించారు.

### ఏడెనిమిది ఎకరాల వరకు రైతు భరోసా ఇచ్చే చాన్స్

రైతు భరోసా పక్కాగా అమలు చేసేందుకు డిసైడ్ అయిన కాంగ్రెస్ ప్రభుత్వం.. కఠినమైన గైడ్‌లైన్స్ రూపొందిస్తోంది. ఇప్పటికే కేబినెట్ సబ్‌కమిటీలోనూ రైతు భరోసా మార్గదర్శకాలపై చర్చించారు. కేవలం సాగులో ఉన్న భూములకే రైతు భరోసా ఇవ్వాలని చూస్తోంది. దీనికి సంబంధించి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో రకరకాల విజ్ఞప్తులు రాగా.. ఫైనల్‌గా ఏడెనిమిది ఎకరాల వరకు రైతు భరోసా ఇచ్చే చాన్స్ ఉంది. ఈ లెక్కన తెలంగాణలో సాగు భూమి 1.39కోట్ల ఎకరాలు ఉండగా.. సుమారు 7వేల కోట్ల నిధులు అవసరమవుతాయని అంచనా వేస్తోంది. ప్రతి 10రోజులకు 1500కోట్ల నుంచి 2వేల కోట్ల వరకూ రైతు భరోసా పంపిణీకి కసరత్తు చేస్తోంది. మొత్తం 45 రోజుల్లో కనీసం 7వేల కోట్లు రైతు ఖాతాల్లో జమ చేయాలని రేవంత్ ప్రభుత్వం భావిస్తోంది. మొత్తంగా.. ఏడాది పండుగకు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రాండ్‌గా ఏర్పాట్లు చేస్తోంది. అదే సమయంలో రైతు భరోసాను కంప్లీట్ చేసి.. అన్నదాతల కళ్లలో ఆనందం నింపడంతోపాటు.. విపక్షాల నోళ్లకు తాళం వెయ్యాలని చూస్తోంది. ఫలితంగా.. రైతు రుణమాఫీ విషయంలో మిస్ అయిన మైలేజ్‌ను రైతుభరోసాతో రాబట్టుకునేందుకు ప్రయత్నిస్తోంది.

## పాలమూరుని అభివృద్ధి చేసుకోనివ్వండి

-మొదటిపేజీ తరువాయి

ట్లు వేస్తేనే కేసీఆర్ రెండు సార్లు సీఎం అయ్యారని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. పాలమూరు యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తామన్నారు. తమ పరిశ్రమలో 2 వేల మందికి ఉద్యోగాలు ఇస్తామని అమర్‌రాజా సంస్థ హామీ ఇచ్చిందని తెలిపారు. దేవాలయాలకు నిధులతో పాటు, ఆధునిక దేవాలయాలైన సాగునీటి



ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా ఎడారిగా మారి వలసలు పోతున్న పాలమూరు జిల్లాలో పసిడి పంటలు పండాలని, పచ్చని పైరులతో ఈ జిల్లా విలసిల్లాలని ఆకాక్షించారు. అందుకు అనుగుణంగా జిల్లాలోని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు వేగంగా అడుగులు వేస్తున్నామన్నారు. అదేవిధంగా ఎత్తైన ప్రాంతమైన మక్తల్ దగ్గర కృష్ణమ్మ ప్రవహిస్తున్నా, సాగు నీరు లేకపోవడం వల్ల ఇబ్బంది పడుతుంటే మక్తల్, నారాయణపేట, కొడంగల్ సాగునీటి ప్రాజెక్టును మంజూరు చేశామని, టెండర్లు సైతం పూర్తవడంతో తొందర్లోనే పనులు ప్రారంభించకపోతున్నామన్నారు.గ్రామగ్రామానికి తండాలకు బీటీ రోడ్లు వేసే బాధ్యత తనదని తెలిపారు. బీటీ రోడ్ల నిర్మాణాలకు అంచనాలు తయారు చేయాలంటూ ఈ సందర్భంగా ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పాలమూరుకు విద్య, వైద్యం, ఉపాధి కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. అంతకుముందు చిన్న చింతకుంట మండలం అమ్మాపూర్‌లోని కురుమూర్తి స్వామిని సీఎం రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ఘాట్ రోడ్డు కారిడార్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు.

ఇప్పటికీ కురుమూర్తి ఆలయంలో మౌలిక సదుపాయాలు లేవని ఆయన పేర్కొన్నారు. అందుకే రూ.110 కోట్లతో ఘాట్ రోడ్ కారిడార్ నిర్మిస్తున్నామన్నారు. కురుమూర్తి ఆలయానికి ఏం కావాలో కలెక్టర్ నివేదిక ఇస్తే నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. పేదల తిరుపతిగా కురుమూర్తి ఆలయాన్ని కొలుస్తారన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పాలమూరులో ప్రాజెక్టులు సైతం పూర్తి కాలేదన్నారు.

కేసీఆర్ హయాంలో పాలమూరుకు పరిశ్రమలు, ప్రాజెక్టులు రాలేదని విమర్శించారు. పాలమూరులో ఇంకా వలసలు కొనసాగుతూనే ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మక్కల్, నారాయణ్ పేట్, కొడంగల్ ప్రాంతాలకు కృష్ణా జలాలు తీసుకు వస్తామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ వెంట మంత్రులు కోమటిరెడ్డి, రాజనర్సింహ తదితరులు ఉన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేపై ఆందోళన వద్దు

-మొదటిపేజీ తరువాయి

ప్రతిష్టాత్మకంగా ఆరంభించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఫారంలో పలు అంశాలకు సంబంధించి చేర్పులు, మార్పులు చేశారు. కుల, మతాలు, సామాజిక వర్గానికి సంబంధించి 'ఏమి లేదు' అనే అంశాన్ని చేర్చడంపై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. కులగణన చేపట్టాలని అసెంబ్లీ తీర్మానం



చేసినప్పటికీ, ఒక కులగణన కాకుండా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ సర్వే కూడా చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ మేరకు రాష్ట్ర కేబినెట్‌లో తీర్మానాన్ని కూడా ఆమోదించారు. ఈనెల 6వ తేదీ నుంచి సర్వే చేయాలని షెడ్యూల్ ఖరారు చేశారు. ఎన్యూమరేటర్లకు శిక్షణ ఇవ్వడంతో పాటు పార్ట్ 1, పార్ట్ 2లో అనుబంధ ప్రశ్నలతో కలిపి 75 ప్రశ్నలను చేరుస్తూ రూపొందించిన సర్వే ఫారాన్ని గతనెల 29వ తేదీన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విడుదల చేశారు.

మొదట పంపిన సర్వే ఫారాన్ని ప్రింటింగ్ చేయించవద్దని, మరొక ఫారం పంపిస్తామని జిల్లా అధికారులకు ఉన్నతాధికారులు సమాచారం ఇచ్చారు. ఈ సర్వే ప్రత్యేకించి కుల గణన చేసేందుకేనని ప్రజలంతా భావిస్తున్నప్పటికీ కాలం నంబర్ 6లో ఉన్న 01 ఎస్సీ, 02, ఎస్టీ, 03 బీసీ, 04 ఓసీ అని ఉంటే మాత్రం దానిపై స్టిక్కర్ వేయాలని ఆదేశించారు. 5వ కాలంలో మతం, 6వ కాలంలో సామాజిక వర్గం, 7వ కాలంలో కులం అని ఇచ్చారు. ఎన్యూమరేటర్లకు ఇచ్చిన బుక్‌లెట్‌లో పేర్కొన్న కోడ్ నంబర్లను నమోదు చేయాలన్నారు. ఇందులో కొత్తగా 5వ కాలం 01లో ఏ మతం లేదు, 6వ కాలం 01లో ఏ సామాజిక వర్గం లేదు, 7వ కాలంలో కులానికి సంబంధించి ఏ కులం లేదు అనే అంశానికి కోడ్ 999 వేయాలని బుక్‌లెట్‌లో పేర్కొన్నారు. కులగణన ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందని చెబుతున్న ప్రభుత్వం ఏ మతం లేదు, ఏ సామాజిక వర్గం లేదు, ఏ కులం లేదు అని పేర్కొనడంలో ఆంతర్యమేమిటని పలువురు అంటున్నారు. అలాగే రాజకీయ నేపథ్యానికి సంబంధించి 46వ కాలంలో నాలుగు ప్రశ్నలను తొలగించారు. ఆఫీస్ బేరర్‌లో మినిస్టర్, చైర్మన్, స్పీకర్, మొదలగు అనే అంశాలు, ఎన్ని టర్ములనే అంశాన్ని తొలగించారు.

## హామీలపై వెనక్కి తగ్గేదే లేదు

-మొదటిపేజీ తరువాయి

అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో కొంత జాప్యం జరుగుతోంది తప్ప, ఇచ్చిన హామీపై వెనక్కి తగ్గేదే లేదని స్పష్టం చేశారు. డిసెంబరులో మరో రూ.13 వేల కోట్ల రుణమాఫీ : సన్నబియ్యం సాగు చేసిన రైతులకు బోనస్‌గా క్వింటాకు రూ.500 ఇస్తామన్న హామీ కూడా అమలు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే రూ.18 వేల కోట్ల పంట రుణాలను మాఫీ చేశామని, డిసెంబర్ నాటికి మరో రూ.13 వేల కోట్ల రుణాలను మాఫీ చేస్తామని అన్నారు. ఇప్పటి వరకు 56 వేల ఉద్యోగాలిచ్చామని, రాష్ట్రంలో గ్రూప్స్? పరీక్షలు రాసిన అభ్యర్థులకు వచ్చే నెలలోనే ఉద్యోగాలిస్తామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అర్హులను గ్రామ కమిటీ సమక్షంలో మొదటిగా పేద వారికి మంచి చేకూరేలా వారిని ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు.

## తెలంగాణ సర్వోన్నతగా అభివృద్ధి చెందాలి

**నిజామాబాద్ :** తెలంగాణ రాష్ట్రం సర్వోన్నతగా అభివృద్ధి చెందాలని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ వ్యాఖ్యానించారు. ఇవాళ(ఆదివారం) నిజామాబాద్ జిల్లాలో పర్యటించారు. కందకుర్తి త్రివేణి సంగమం వద్ద గంగా హారతికి వెళ్తూ మార్గం మధ్యలో డిచ్‌పల్లిలో దత్తాత్రేయ ఆగారు. స్థానిక ఎంపీపీ నివాసంలో గవర్నర్ దత్తాత్రేయ అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ... డిచ్‌పల్లితో 1970 నుంచి తనకు సంబంధాలు ఉన్నాయని గుర్తుచేసుకున్నారు. పాత ఆత్మీయులను కలవడం సంతోషంగా ఉందని అన్నారు.



పసుపు రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలవాలని కోరారు. జిల్లాలో అత్యధికంగా బీడీల తయారీపై ఆధారపడి మహిళలు జీవిస్తారని చెప్పారు. బీడీ కార్మికుల ఆర్థిక , ఆరోగ్య భద్రతపై ప్రభుత్వం దృష్టి సారించాలని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కోరారు.

# సంపాదకీయం

## పెళ్లిళ్లు... ఆలస్యమే ప్రధాన సమస్య

నిరుద్యోగం.. పడిపోతున్న రూపాయి.. ధరల పెరుగుదల.. ప్రమాదకరంగా ఆర్థిక పరిస్థితి.. అసలు ఇవేవీ సమస్యలు కావు. యువకులకు సరైన సమయంలో పెళ్లి కాకపోవ డమే ఇప్పుడు అసలైన సమస్య. పెళ్లి కాని ప్రసాద్ లు పెరిగిపోతున్నారు.. ఇది ఇండియాలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఉంది. ఇందుకు తగ్గట్టుగానే ప్రతి దేశంలో జనాభా తగ్గుదల కనిపిస్తుంది. ముఖ్యంగా జపాన్ లో అయితే పెళ్లి, పిల్లలు, సంసారం అనే వాటికి దూరం అయ్యారు విలాసవంతమైన జీవితాన్ని కోరుకుంటున్నారు. పెద్ద ఫ్లాటూ కారూ అంటూ ఆదాయానికి మించి ఖర్చు చేసి చివరికి పరిస్థితి చేయి దాటిపోయాక ఒత్తిడికి లోనవుతుంటారు. ఆ ప్రభావమంతా భాగస్వామి మీద పడుతుంది. గొడవలు మొదలవుతాయి. చివరికి– నీవల్లే అంటే కాదు నీవల్లే అని ఆరోపించుకుంటూ సమస్యను తెగేదాకా లాగుతున్నారు.ఇద్దరూ ఉద్యోగం చేస్తుంటే ఇంటికి రాగానే అతడు టీవీ దగ్గర కూర్చుంటాడు. వచ్చీ రావడంతోనే మళ్లీ వంటింట్లోకి వెళ్లి పనిచేయడానికి ఆమె చికాకుపడుతుంది. మాటామాటా పెరుగుతుంది. మనసు విరిగిపోతుంది. బంధం పట్ల అసంతృప్తి పేరుకుపోతుంది.చాలాసార్లు తల్లిదండ్రుల జోక్యమూ పెద్ద సమస్యగా మారుతోంది.ఇద్దరికీ ఉద్యోగం ముఖ్యం. కెరీర్‌లో పైకెదగాలని ఆశపడుతూ ఆ క్రమంలో అనుబంధానికి ప్రాధాన్యమివ్వడం లేదు. చిన్న చిన్న అభిప్రాయభేదాలొచ్చినప్పుడు కూర్చుని మనసు విప్పి మాట్లాడుకునే పరిస్థితి ఉండటం లేదు.ఇప్పటి యువతరం అలవాట్లూ కొంతవరకు కుటుంబజీవనాన్ని ఇబ్బందిపెడుతున్నాయి. ఆలస్యంగా పడుకోవడం, ఆలస్యంగా లేవడం, పబ్బులూ క్లబ్బులూ, సిగరెట్టూ మద్యంలాంటివీ... గొడవలకు దారితీసి చినికి చినికి గాలివానని చేస్తున్నాయి.సంబంధాలు చూసుకునేటప్పుడు చదువూ హోదా అందచందాలు లాంటివి చూస్తున్నారు కానీ కంపాటిబిలిటీ గురించి ఆలోచించడం లేదు. యువత కూడా భాగస్వామిని ఎంచుకునేటప్పుడు ఆశయాలకు ప్రాధాన్యమివ్వాలో అభిరుచులకు ప్రాధాన్యమివ్వాలో తెలుసుకోలేకపోతున్నారు. లైంగిక సమస్యలూ ఈమధ్య విడాకులకు కారణమవుతున్నాయి. సమస్యని దాచి పెళ్లి చేసుకోవడంవల్ల తర్వాత అది విడాకులకు దారితీస్తోంది. ముఖ్యంగా జపాన్ దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లోని అబ్బాయిలను పెళ్లి చేసుకునేందుకు కొత్త స్కీం తీసుకొచ్చింది అక్కడి ప్రభుత్వం.ఈ స్కీం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. జపాన్ దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లోని అబ్బాయిలను.. అమ్మాయిలు పెళ్లి చేసుకుంటే మన భారత కరెన్సీలో మూడున్నర లక్షల రూపాయలు ఇవ్వనున్నారు. జపాన్ దేశం కరెన్సీలో 6 లక్షల యెన్ లు.. ఈ డబ్బులు అమ్మాయిల బ్యాంక్ అకౌంట్ లో వేస్తారు. ఈ స్కీం తీసుకురావటానికి కారణం లేకపోలేదు. జపాన్ లో గ్రామీణ ప్రాంతాల్లో జనాభా సంఖ్య భారీ స్థాయిలో తగ్గిపోతుంది. అందరూ పట్టణాలు, నగరాలకు వలస వెళుతున్నారు. దీన్ని అరికట్టి.. గ్రామీణ ప్రాంతాల్లో జనాభా సంఖ్య పెంచటమే ఈ పథకం ఉద్దేశం. జపాన్ దేశంలోని ఏ ప్రాంతం అమ్మాయి అయినా సరే.. గ్రామీణ ప్రాంతంలోని అబ్బాయిని మ్యారేజ్ చేసుకుని.. అక్కడే నివాసం ఉండాలి. అక్కడే పిల్లలను కనాలి అన్నమాట.దేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య" ఇవీ మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో శరద్ పవర్ పార్టీకి చెందిన అభ్యర్థి రాజే సాహెబ్ దేశ్ ముఖ్ చేసిన వ్యాఖ్యలు.సహజంగా ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ప్రజలకు వరాలు ఇస్తుంటాయి. అరచేతిలో స్వర్గాన్ని చూపిస్తుంటాయి. సంక్షేమ మంత్రాన్ని పటిస్తుంటాయి. ఉచితాల తాయిలాలను వేస్తుంటాయి. కానీ, ఇదంతా రొటీన్ అయిపోయింది. ఇలాంటి సమయంలో మన దేశం ఎదుర్కొంటున్న అసలైన సమస్యను శరద్ పవర్ పార్టీకి చెందిన అభ్యర్థి రాజే సాహెబ్ దేశ్ ముఖ్ తెరపైకి తెచ్చారు. ఎన్నికల ప్రచారంలో ప్రత్యర్థి పార్టీల మీద విమర్శలు చేయకుండా.. అసలైన సమస్యను ప్రస్తావించారు. “వయసు వచ్చిన యువకులకు పెళ్లి చేస్తానని.. జీవన ఉపాధిని కూడా కల్పిస్తానని" ఆయన ఎన్నికల ప్రచారంలో చెప్పడం దేశవ్యాప్తంగా చర్చకు కారణమవుతోంది. నిజానికి దేశంలో నిరుద్యోగం ఎక్కువగా ఉంది. ఆర్థిక అంతరం పెరిగిపోయింది. ఇంకా చెప్పాలంటే అనేక సమస్యలు ఉన్నాయి. కానీ వాటన్నింటికీ మించి ఈడు వచ్చిన యువకులకు పెళ్లిళ్లు కాకపోవడం అనేది అతిపెద్ద సమస్యగా మారింది. కేవలం దక్షిణాది రాష్ట్రాలలోనే ఈ సమస్య లేదు. ఉత్తరాది, ఈశాన్య రాష్ట్రాల్లో కూడా ఈ సమస్య ఉంది. కేవలం ఆదివాసి, ఆదిమ జాతులలోనే ఈ సమస్య లేదు..ఇటీవల ఓ సంస్థ నిర్వహించిన సర్వే ప్రకారం గత 10 ఏళ్లలో పెళ్లికాని యువకుల సంఖ్య దేశంలో పెరుగుతున్నట్టు తెలుస్తోంది. ఒకప్పటిలాగా అమ్మాయిలు పెద్దల మాట విని.. వారు సూచించిన అబ్బాయిని చేసుకునే పరిస్థితి లేదని తెలుస్తోంది. “ఉద్యోగం, కెరియర్, ఆర్థిక స్థిరత్వం, దురలవాట్లు లేనివారిని అమ్మాయిలు కోరుకుంటున్నారు. అన్ని విషయాలలోనూ ఒక స్పష్టతతో వ్యవహరిస్తున్నారు. ఒకవేళ కట్టుకున్నవాడు పెత్తనం చేసినట్టు కనిపిస్తే.. మొహమాటం లేకుండా దాంపత్యానికి వీడ్కోలు పలుకుతున్నారు. అందువల్లే చాలామందికి పెళ్లిళ్లు కావడం లేదు. ఫలితంగా చాలామంది యువకులు ఒంటికాయ శొంఠి కొమ్ము జీవితానికి అలవాటు పడుతున్నారని" ఆ సంస్థ తన సర్వేలో ప్రకటించింది. భ్రూణ హత్యలు పెరిగిపోవడం.. ఆడపిల్లలను ఎక్కువగా కనకపోవడం.. చాలా రాష్ట్రాలలో లింగ సమానత్వం లేకపోవడం కూడా ఈ సమస్యకు ప్రధాన కారణమని తెలుస్తోంది. ఈ పథకంపై ప్రతిపక్షాలకు విమర్శలకు దిగాయి. మహిళల స్వేచ్ఛకు. సమానత్వానికి ఇది భంగం అంటూ నిరసనలకు దిగారు. ఇక అమ్మాయిలు అయితే రచ్చ రచ్చ చేశారు. మేం అంత తక్కువగా కనిపిస్తున్నామా.. మాకు స్వేచ్ఛ లేదా.. మాకు సొంత ఆలోచన లేదా.. మమ్మల్ని బానిసలుగా చూస్తున్నారా ఆందోళనలకు దిగారు. ప్రభుత్వం ఏదో అనుకుంటో.. అది మరోలా మారిపోయింది. మేం ఎవర్ని పెళ్లి చేసుకోవాలో కూడా ప్రభుత్వమే డిసైడ్ చేస్తుందా అంటూ జపాన్ అమ్మాయి గరం గరం అయ్యారు. దీంతో ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దు చేసింది. ఇదేదో జపాన్ దేశానికే పరిమితం అయిన సమస్యగా చూడాల్సిన అవసరం లేదు.. ఇది భారతదేశంలోనూ ఉన్నదే. రైతు అంటే పిల్లను ఇచ్చే వారు రోజురోజుకు తగ్గిపోతున్నారు. చిన్న ఉద్యోగం అయినా అది టౌన్ లో ఉండాలి.. అబ్బాయి అక్కడే ఉండాలి అనే ఆలోచన బలంగా ఉంది అమ్మాయిల్లో.. ఇది ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లోని రైతు బిడ్డలు ఎదుర్కొంటున్న సమస్య.మొత్తంగా చూస్తే శరద్ పవర్ పార్టీకి చెందిన అభ్యర్థి రాజే సాహెబ్ దేశ్ ముఖ్ రేకెత్తించిన విషయం మామూలుది కాదు. అదేదో ఎన్నికల ప్రచారానికి సంబంధించిన స్టంట్ కూడా కాదు. ఈడొచ్చిన యువకులకు పెళ్లిళ్లు సరిగా కాకపోతే అది అంతిమంగా జనాభా పెరుగుదలపై పడుతుంది. జనాభా పెరుగుదల తిరోగమనం దిశగా సాగితే ఆ ప్రభావం దేశ భద్రతపై, ఆర్థిక పరిస్థితి పై పడుతుంది.

# తెలుగు భాషకు చార్లెస్ బ్రౌన్ సేవ

పరదేశీయుడైనా, ఆంగ్ల భాష మాతృభాష అయినా, బహు భాషవేత్త అయి ఉండీ, ఈస్ట్ ఇండియా కంపెనీ ఉద్యోగిగా భారత దేశానికి వచ్చి, విధి నిర్వహణ కోసం తెలుగు భాష నేర్చుకుని, నాటికి కరడుగట్టి, మినుకు మినుకు మంటూ, ఆరిపోవడానికి సిద్ధంగా ఉన్న తెలుగు భాష ఉద్ధరణకు బ్రౌన్ తీసుకున్న చొరవ ప్రశంసనీయం. ఆంగ్లేయులు పురాణాలను ప్రచురించడం, వ్యాఖ్యానాలు రాయించడం, తెలుగు నేర్చుకోవడం కోసం వాచకాలు, వ్యాకరణ గ్రంథాలు రాయడం, ప్రచురించడం, సహస్రాధిక వేమన పద్యాలను వెలికితీసి ప్రచురిం చడం, పాఠశాలలు స్థాపించి, ఉచిత విద్య నేర్చుకునే అవకాశం కల్పించడం, ప్రాచీన గ్రంథాలను అర్థం చేసుకోవడానికి ఏకంగా నిఘంటువుని అందించడం ద్వారా తెలుగు భాషా, సాహిత్య వికాసానికి బ్రౌన్ అందించిన సేవ అమోఘం, అపూర్వం, అస మానం అనితర సాధ్యం. చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ (నవంబర్ 10, 1798 – డిసెంబర్ 12, 1884) తెలుగు సాహిత్యమునకు విశేష సేవ చేసిన ఆంగ్లేయుడు. తొలి తెలుగు శబ్దకోశమును ఆయనే పరిష్కరించి ప్రచురించాడు. బ్రౌన్ డిక్షనరీని ఇప్పటికి తెలుగులో ప్రామాణికంగా ఉపయోగిస్తారు. సి. పి. బ్రౌన్ 1798 నవంబర్ 10న కలకత్తాలో జన్మించాడు. ఈయన తండ్రి డేవిడ్ బ్రౌన్ పేరొందిన క్రైస్తవ విద్వాంసుడు. తండ్రి మరణించిన తరువాత బ్రౌను కుటుంబం ఇంగ్లండు వెళ్ళిపోయింది. తండ్రి ఇచ్చిన స్ఫూర్తితో సీపీ బ్రౌన్ గ్రీక్, లాటిన్, పారశీ, సంస్కృత భాషల్లో ఆరితేరాడు, బ్రౌను అక్కడే హిందూ స్థానీ భాష నేర్చుకున్నాడు. తరువాత 1817 ఆగష్టు 4 న మద్రాసులో ఈస్ట్ ఇండియా కంపెనీలో ఉద్యోగంలో చేరాడు. ఉద్యోగ బాధ్యతల్లో భాగంగా మద్రాసులో కోదండరామ పంతులు వద్ద తెలుగులో ప్రాథమిక జ్ఞానాన్ని సంపాదించాడు. 1820 ఆగస్టులో కడపలో డిప్యూటీ కలెక్టరుగా చేరాడు. ఉద్యోగరీత్యా అనేక ప్రాంతాల్లో పని చేసినపుడు తెలుగులో మాట్లాడడం తప్పనిసరి అయింది. అయితే తెలుగు నేర్చు కోడానికి సులభమైన, శాస్త్రీయ మైన విధానం లేక పోవడం వలన, పండితులు తమ తమ స్వంత పద్ధతులలో బోధిస్తూ ఉండేవారు. తెలుగేతరులకు ఈ విధంగా తెలుగు నేర్చుకోవడం ఇబ్బందిగా ఉండేది. భాష నేర్చుకోవడం లోని ఇబ్బంది, బ్రౌనును తెలుగు భాషా పరిశోధనకై పురికొల్పింది. ప్రాచీన తెలుగు కావ్యాలను వెలికితీసి, ప్రజలందరికీ అర్థమయ్యేలా పరిష్కరించి, ప్రచురించడం, భాషకు ఓ వ్యాకరణం, ఓ నిఘంటువు, ఏర్పడడానికి దారి



తీసింది. మచిలీపట్నం, గుంటూరు, చిత్తూరు, తిరునెల్వేలి మొదలైన చోట్ల పనిచేసి, 1826లో మళ్ళీ కడపకు తిరిగి వచ్చి అక్కడే స్థిర నివాస మేర్పరచు కొన్నాడు. కడపలోను, మచిలీపట్నంలోను కూడా పాఠశాలలు పెట్టి ఉచితంగా చదువు చెప్పించాడు. విద్యార్థులకు ఉచితంగా భోజన వసతి కూడా కల్పించాడు. 1834లో ఉద్యోగం నుండి తొలగించడంతో ఇంగ్లండు వెళ్ళిపోయి, తిరిగి 1837లో కంపెనీలో పర్షియను అనువాద కుడిగా భారత దేశానికి వచ్చాడు. 1827 నాటికే, బ్రౌన్ 'ఆంధ్ర గీర్వాణ ఛందము' అనే పుస్తకం రాసినప్పటికీ, ఆయనకు మంచి గుర్తింపు తెచ్చిన పుస్తకం 1829 నాటి 'వేమన శతకం'. అప్పటికి బ్రౌన్ అయిదేళ్లుగా వేమన సాహిత్యాన్ని అధ్యయనం చేస్తూ ఉన్నారు. ఇందులో దాదాపు 700 పద్యాలకు ఆంగ్లాను వాదాలతో పాటు విస్తృతమయిన పదకోశం కూడా సమకూర్చారు. మరో పదేళ్ల తర్వాత, 1164 పద్యాల వరకు విస్తరింపచేసి, తిరిగి 'వేమన శతకం' అచ్చువేశాడు. పదవీ విరమణ తరువాత 1854లో లండన్‌లో స్థిరపడి, 1865లో లండన్ యూనివర్సిటీలో తెలుగు ప్రొఫెసరుగా నియమితుడైనాడు. బ్రౌన్ కొలువులో తొలి తెలుగు కథకుడు తాతాచారి అనే పేరుతో ప్రాచుర్యం పొందిన నేలటూరు వేంకటాచలం. తాతాచారి చెప్పిన కథలను విన్న సి. పి. బ్రౌన్ అందులోంచి 24 కథలను, దానితోపాటు శ్రీకృష్ణమాచారి చెప్పిన రెండు కథలను కలిపి 1855లో పుస్తకంగా ముద్రించారు. 1916లో 'తాతాచారి కథలు ' గిడుగు వేంకట అప్పారావు సంపాదకత్వంలో ద్వితీయ ముద్రణ పొందాయి. 1951లో వావిళ్ల వారి తృతీయ ముద్రణ, 1974లో బంగోరె సంపాదకుడిగా చతుర్థ ముద్రణ పొందాయి. 1848లో చెన్నపట్నం వెళ్లి బ్రౌను కొలువులో ఏడేళ్లు పల్నాటి వీర చరితం, వసు చరిత్ర మొదలైన గ్రంథా ల పరిష్కార కృషిలో ఆయనకు సాయపడ్డారు. తాతాచార్యులు కావ్య తర్క వ్యాకరణముల యందు ప్రవీణత గలవాడు. తాతాచారి కథలు నీతి బోధకాలే కాక, ఆనాటి సామాజిక స్థితికి దర్పణంగాను ఉన్నాయి. అందులోని శైలి శుద్ధ వ్యావహారికం అయిన కారణంగా పండిత శైలికి దూరంగా ఉందనే బ్రౌన్ ప్రశంసకు యోగ్యమైంది. బ్రౌన్ వేమన పద్యాలను వెలికితీసి ప్రచురించాడు. 1829లో 693 పద్యాలు, 1839లో 1164 పద్యాలు ప్రచురించాడు.1841లో "నలచరిత్ర"ను ప్రచురించాడు."ఆంధ్ర మహా భారతము", "శ్రీమద్భాగవతము" లను ప్రచురించాడు. తెలుగు నేర్చుకునే ఆంగ్లేయుల కొరకు వాచకాలు, వ్యాకరణ గ్రంథాలు రాసాడు. 1840లో వ్యాకరణాన్ని ప్రచురించాడు. లండన్‌లోని "ఇండియాహౌస్ లైబ్రరీ"లో పడి ఉన్న 2106 దక్షిణభారత భాషల గ్రంథాలను మద్రాసు తెప్పించాడు."హరిశ్చంద్రుని కష్టాలు" గౌరన మంత్రిచే వ్యాఖ్యానం వ్రాయించి 1842లో ప్రచురించాడు. 1844లో "వసుచరిత్ర"', 1851లో "మను చరిత్ర" ప్రచురించాడు. జూలూరి అప్పయ్య శాస్త్రి చేత వీటికి వ్యాఖ్యానాలు రాయించాడు.1852లో "పలనాటి వీరచరిత్ర" ప్రచురించాడు. పందొమ్మిదో శతాబ్ది తొలి చివర్లో తాను తెలుగు సాహిత్యంలో కృషి మొదలుపెట్టే నాటికి నెలకొని వుండిన స్థితిగతులను గురించి బ్రౌన్ స్ఫుటమయిన మాటల్లో అభివర్ణించాడు. 'అప్పటికి తెలుగు సాహిత్యం కొనప్రాణంతో కొట్టుకు మిట్టాడుతోంది. 1825 నాటికి ప్రమిదలో దీపం కొడిగట్టి పోతోంది. తెలుగు సాహిత్యం దాదాపు అంతరించి పోతూ ఉండడం నా కళ్లబడింది. నేను 30 ఏళ్లు కృషి చేసి, దాన్ని పునః ప్రతిష్ఠ చేశాన'న్నాడు బ్రౌన్. తెలుగు భాషాభివృద్ధికి ఇతోధిక సేవలు అందించి, మరచిపోలేని కృషి సల్పిన బ్రౌన్ 1884 డిసెంబర్ 12 న తన స్వగృహము 22 కిల్డారే గార్డెన్స్, వెస్ట్‌బార్న్ గ్రోవ్, లండన్లో అవివాహితుని గానే బ్రౌన్ మరణించాడు. ఆయనను కెన్సెల్ గ్రీన్ శ్మశానంలో సమాధి చేశారు.

# కఠిన శిక్షలుంటేనే.. కల్తీని అరికట్టగలం!

ఇటీవల నిర్మల్‌లోని ఓ హోటల్‌లో నాన్ వెజ్ తిన్న యువతి ఫుడ్ పాయిజన్ అయి మృతి చెందింది. హైదరాబాద్‌లో మోమోస్ తిని మరో మహిళ తనువు చాలించింది. కాగజ్ నగర్‌లోని మరో హోటల్‌లో చికెన్ మండి తిన్న పలువురు తీవ్ర కడుపు, తలనొప్పి, వాంతులతో ఆస్పత్రిలో చేరారు. ఇలాంటి ఘటనలు ప్రతిరోజు రాష్ట్రవ్యాప్తంగా ఏదో ఒక చోట జరుగుతూనే ఉన్నాయి. అయినా వీటిని అరికట్టడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు నామమాత్రంగానే ఉంటున్నాయి. జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, ఆ తర్వాత పట్టించుకోకపోవడంతో కల్తీ, నాసిరకం ఆహార పదార్థాలతో ఫుడ్ బిజినెస్ చేసే వారి ఇష్టారాజ్యం కొనసాగుతున్నది. వారం, రెండు వారాల పాటు ఆ హోటల్‌ను మూసివేసి.. ఆ తర్వాత మళ్లీ ప్రారంభించుకోవడం కామన్ అయిపోయింది. చేసిన తప్పునకు అనుగుణంగా కఠిన శిక్షలు ఉంటే తప్ప, ఈ ఘటనలు ఆగవనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. హోటళ్లు, ఫుట్ పాత్‌లపై నోరూరించే, ఘుమఘుమలాడే వంటకాల వెనక అనేక నాసిరకం ఆహార పదార్థాలు దాగి ఉన్నాయి. వాటి యజమానులు కనీస ప్రమాణాలు పాటించకుండా మాంసాహారాన్ని నిల్వ ఉంచుతున్నారు. వాటికే రంగులద్ది మళ్లీమళ్లీ నూనెలో వేయించి.. వేడివేడిగా పొగలు కక్కిస్తూ వడ్డిస్తున్నారు. పలు చోట్ల రోగాల బారిన పడిన జంతువుల మాంసాన్ని సైతం వినియోగించిన ఘటనలు వెలుగుచూశాయి. నాసిరకం నూనె లు, అనుమతిలేని రంగులు మితిమీరి వాడుతున్నారు. కలుషిత ఆహారం కారణంగా ప్రతిరోజూ ఎంతో మంది తీవ్ర అనారోగ్యం బారిన పడుతున్నారు. పరిస్థితి చేయి దాటి ప్రాణాలు కోల్పోతున్న సంద ర్భాలు సైతం ఉన్నాయి. కలుషిత, కల్తీ ఆహారం తినడం వల్ల అతిసారం నుంచి కేన్సర్ల వరకు దాదాపు 200 రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. గుండె, ఊపిరితిత్తులు, నరాలు, ఎముకలు, మూత్రపిండాలు, మెదడు, చర్మ సంబంధిత సమ స్యలు వస్తాయని పేర్కొంటున్నారు. ఆహార పదా ర్థాల తయారీలో రుచి, రంగు కోసం హానికరమైన రసాయనాలు, రంగులను కలుపుతుండడంతో దేశంలో సుమారు 10కోట్ల మంది వివిధ వ్యాధు లతో బాధపడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. 2030 నాటికి ఈ సంఖ్య 15 కోట్లకు చేరుతుందని అంచనా వేసింది. గత కొన్ని నెలలుగా హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా వందలాది హోటళ్లపై అధికారులు వరుస దాడులు నిర్వహించారు. కుళ్లిపోయిన, బూజుపట్టిన మాంసం, నెలల తరబడి నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, నిషేధిత రంగుల వాడకాన్ని గుర్తించారు. వంటశాలల్లో అపరిశుభ్ర వాతావరణం, చచ్చిన బొద్దింకలు దర్శనమిచ్చాయి. పురుగులు పట్టిన, కాలం చెల్లిన ఆహార పదార్థాలు, కల్తీ మసాలాలు, మళ్లీ మళ్లీ కాచి వాడుతున్న నూనెలు, అపరిశుభ్రమైన వంట శాలలు ఉన్నట్లు నిర్ధారించారు. పదుల సంఖ్యలో హోటళ్లపై కేసులు నమోదు చేశారు.

వంట నూనెల నియంత్రణ చట్టం–1947, నిత్యావసర సరకుల నియంత్రణ చట్టం–1955, పాల ఉత్పత్తుల నియంత్రణ చట్టం–1992, వంటివి క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలుకు నోచుకోవడం లేదు. ఆహారం కల్తీ చేయటం, నాసిరకం పదార్థా లు అమ్మటం నేరమని ఆహార భద్రతా ప్రమాణాల చట్టం–2006 చెబుతున్నది. ఆహార కల్తీ నిరోధక చట్టం–1954 కఠిన శిక్షలను నిర్దేశించింది. ఆహార, పానియాలను కల్తీ చేసి అమ్మేవారికి ఆరు నెలల తప్పనిసరి జైలు శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధించాలని పార్లమెంటరీ ప్యానెల్ సైతం ఏడాది క్రితం సిఫారసు చేసింది. అయితే హోటళ్లు, రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు నిత్యం తనిఖీలు చేస్తూ.. కలుషిత ఆహారాన్ని గుర్తిస్తున్నా.. వారికి శిక్షలు మాత్రం పడడం లేదు. జరిమానాలతో బయటికొచ్చి మళ్లీ అదే వ్యాపా రాన్ని కొనసాగిస్తున్నారు.

ఫుడ్ సేఫ్టీ యాక్ట్ ప్రకారం, నాసిరకం (సబ్ స్టాండర్డ్) ఆహారం అని తేలితే జాయింట్ కలెక్టర్ వద్ద నేరస్తుడిని ప్రవేశపెట్టి జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష వేసే అవకాశం ఉంది. సబ్ స్టాండర్డ్ కేసుల్లో రూ.వెయ్యి నుంచి రూ.2 లక్షల వరకూ జరిమానా చెల్లించి నేరస్తులు బయటపడుతున్నారు. కల్తీ ఆహారం అని తేలితే క్రిమినల్ కేసు బుక్ చేయాలి. వారికి గరిష్టంగా రెండేండ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. ఒకవేళ కల్తీ ఆహారం తిని ఎవరైనా చనిపోయినట్లు నిరూపించగలిగితే గరిష్టంగా ఏడేండ్ల శిక్ష విధించేందుకు చట్టంలో సెక్షన్లున్నాయి. అయితే, కేసులు నిరూపితమై శిక్షలు పడ్డ ఘటనలు వేళ్లమీద లెక్కపెట్టొచ్చు. అందుకే పూర్తిస్థాయిలో కఠిన శిక్షలు అమలైతేనే హోటళ్లు, రెస్టారెంట్లు, రోడ్ సైడ్ ఫుడ్ బిజినెస్‌లో కల్తీ కాకుండా అరికట్టగలమనే అభి ప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతున్నది. కల్తీ ఆహారం తిని ఎవరైనా మరణిస్తే వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి జీవితఖైదు విధించే అంశాన్నీ ప్రభుత్వాలు పరిశీలించాలనే డిమాండ్ వినిపిస్తున్నది. కల్తీ ఆహారానికి సంబంధించి వరుస ఘటనలు వెలుగుచూస్తుండటంతో రాష్ట్ర ప్రభుత్వంలో కదలిక వచ్చినట్లు కనిపిస్తున్నది. మోమోస్ తిని మహిళ మృతి చెందిన తర్వాత.. మయోనీస్‌తో ఫుడ్ పాయిజన్ అయినట్లు భావించి.. రాష్ట్ర ప్రభుత్వం మయోనీస్ వినియోగంపై ఏడాదిపాటు నిషేధం విధించింది. అంతేకాకుండా మంత్రి దామోదర రాజనర్సింహ వరుస సమీక్షలు నిర్వహి స్తూ అధికారులకు సూచనలిస్తున్నారు. టాస్క్ ఫోర్స్ కమిటీల పనితీరుపై ఆరా తీస్తున్నారు. అంతేకాకుండా ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారానికి కలెక్టరేట్లలోనే ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నది. మరిన్ని మొబైల్ టెస్టిం గ్ ల్యాబ్స్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నది. హోటళ్లు, రెస్టారెంట్లకు రేటింగ్ ఇచ్చే ఆలోచనలో కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తున్నది. అ యితే ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్నా.. కఠిన చర్యలు లేకుంటే మాత్రం హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకుల్లో మార్పు రాదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

## ప్రైవేటీకరణ ప్రమాదమే!

పౌర విమానయాన రంగం జాతీయ ప్రయోజనాల దృష్టి కోణంలో చాలా కీలకమైనది. ఇది అన్ని రాష్ట్రాలను, దూరప్రాంతాలు, పర్వత ప్రాంతాలను సైతం అనుసంధానం చేస్తుంది. అంతేకాకుండా, ప్రపంచ దేశాలతో రవాణా సంబంధాలను ఏర్పరుస్తుంది. ప్రకృతి విపత్తులు సంభవిస్తే, అక్కడి ప్రజలను వేగంగా రక్షణా స్థలాలకు తరలించడంలో ఈ రంగం ఎంతో తోడ్పడుతుంది. అందుకే, పౌర విమానయాన రంగం ప్రజా రంగంలో, ప్రభుత్వ ఆధ్వర్యంలో తప్పక ఉండాలి. అందుకే స్వతంత్ర భారతదేశంలో "ఎయిర్ కార్పొరేషన్ చట్టం–1953" అమలులోకి వచ్చింది. దీనివల్ల ఆ సమయంలో ఉన్న ఎనిమిది ప్రైవేటు విమానయాన కంపెనీలు విలీనం చేయబడి ప్రభుత్వ రంగ సంస్థలుగా "ఇండియన్ ఎయిర్ లైన్స్", "ఎయిర్ ఇండియా" రూపంలో ఏర్పడ్డాయి. 1990లలో గ్లోబలైజేషన్ వ్యాప్తి చెందడంతో పౌర విమానయాన రంగంలో ప్రైవేటీకరణకు అనుకూల వాతావరణం ఏర్పడింది. దీని ప్రవేశంతో ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వ రంగానికి వ్యతిరేక పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో అన్ని రంగాలతో పాటు పౌర విమానయాన రంగంలో కూడా ప్రైవేటీకరణ ప్రారంభమైంది. ఇక దేశంలో "నీతి ఆయోగ్" ఏర్పడి ప్రభుత్వాన్ని సమర్థవంతంగా 'నియో లిబరల్' విధానాలను అమలు చేయమని కేంద్రంపై ఒత్తిడి తెచ్చింది. ఈ చర్యలతో ప్రభుత్వ రంగంలో 100 శాతం ప్రైవేటీకరణ దిశగా ముందుకు సాగింది. అయితే, లిబరలైజేషన్, ప్రైవేటీకరణ ప్రక్రియలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోవడానికి అలాగే క్రమంగా ఆర్థిక అస్థిరతకు దారితీస్తుంది. 1990లో పబ్లిక్–ప్రైవేటు భాగస్వామ్య నమూనా ద్వారా విమానాశ్రయాల ప్రైవేటీకరణ ప్రారంభమైంది. ప్రస్తుతం విమానాశ్రయాల నిర్మాణంలో 100 శా తం విదేశీ పెట్టుబడికి గేట్లు బార్లా తెరచి ఆ హ్వానం పలుకుతున్నా రు. అయితే, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ అనంతరం కూడా విమానయాన రంగం లో అనేక ప్రైవేటు సం స్థలు నిర్వాహణా సా మర్థ్యం లేక నష్టాల బారిన పడ్డాయి. వాయిదా నిధులు కూడా సకాలంలో చెల్లించని దశకు చేరుకున్నాయి. 2011కి 68.5 శాతం వృద్ధి అయినప్పటికీ, 2022కి తీవ్ర నష్టాలను ఎదుర్కొన్నాయి. దీంతో ఉద్యోగాలలో కోత విధించారు. విమానాశ్రయాలపై ఆధారపడి జీవించే వారికి కూడా ఉపాధి అవకాశాలు తగ్గాయి. పైగా ప్రయివేట్ రంగాలకు ఎంతసేపూ లాభాలపైనే దృష్టి ఉంటుంది. సేవా దృష్టి తక్కువై పొదుపుపై దృష్టి పెడతాయి. ప్రస్తుతం విమానయాన సంస్థలు ప్రయాణికుల సౌకర్యం కంటే లాభాలపై ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాయి. దాంతో ప్రాంతీయ అసమానతలు మరింత ముదిరాయి. ఇతర ప్రాంతాలతో అనుసంధానం సైతం తగ్గింది. ఇక ప్రైవేటీకరణకు కారణంగా ఉద్యోగాల సంఖ్యలో కోత విధించారు. ఉద్యోగ భద్రత తగ్గింది. వేతనాలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలు తగ్గాయి. పైలెట్లకు ఇతర సిబ్బందికి పని గంటలు పెరిగాయి. సంస్థ నిర్వహణ వ్యయాలు తగ్గించడం కోసం విమాన సిబ్బందికి తగిన శిక్షణ లేకపోవడంతో ప్రమాదాలకు దారితీస్తున్నాయి. ప్రైవేటీకరణతో పర్యావరణ సమస్యలను గౌరవించకపోవడం వల్ల కార్బన్ ఉద్గారాలు పెరిగాయి. స్థిరమైన విధానాల లేమితో సమర్థవంతమైన ఇంధన నిర్వహణ తగ్గింది. కార్పొరేటీకరణతో అసమాన అభివృద్ధి జరుగుతుంది. ప్రైవేటీకరణ వల్ల కొన్ని ఎయిర్‌లైన్స్ కు లాభాలు వస్తున్నాయి. ఇతర సంస్థలు కష్టాలను, నష్టా లను ఎదుర్కొంటున్నాయి. ఈ రంగంలో విదేశీ యాజమా న్యం, నియంత్రణ మూలంగా డేటా భద్రతా లోపాలు వస్తు న్నాయి.

# సమగ్ర కుటుంబ సర్వేను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





**సర్వేను ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ముందుకు వెళ్లాలని సూచన**

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**

**ఇబ్రహీంపట్నం,నవంబర్10(సూర్య రేఖ)** రంగారెడ్డి జిల్లాలో హౌస్ లిష్టింగ్ సర్వేను అన్ని మున్సిపాలిటీలలో గ్రామపంచాయతీలలో దిగ్విజయంగా నిర్వహించడం జరిగిందని,అదే ఉత్సాహంతో సమగ్ర కుటుంబ సర్వేను ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ముందుకు వెళ్తున్నామని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి తెలిపారు.ఆదివారం ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ గ్రామంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లా వ్యాప్తంగా 5 వేల 376 ఎన్యూమరేషన్ బ్లాక్లుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఎన్యూమరేటర్లను నియమించి సర్వే ప్రక్రియను చేపట్టడం జరిగిందని, ఎన్యూమరేటర్ల కొరత ఏర్పడకుండా,ఇంకా కొంత మంది సిబ్బందికి శిక్షణ ఇచ్చి అవసరం ఉన్న చోట ఎనిమిరేటర్లగా పంపటానికి సిబ్బందిని స్పేర్ గా ఉంచామని కలెక్టర్ తెలిపారు.ఆదివారం అయినప్పటికీ సర్వేకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని బ్లాక్ లలో సర్వే ప్రక్రియ జరుగుతున్నదని అన్నారు.కుటుంబ పెద్ద తమ ఆధార్ కార్డు,రేషన్ కార్డులను అధికారులు వచ్చినప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని, అదే విధంగా గ్రామ పెద్దలు, యువకులు ఈ సర్వేకు సహకరించి తోడ్పాటు అందించాలని కోరారు. సమగ్ర సమాచారం సేకరణ వలన అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అందించి వారికి ఏ అవసరం ఉంటుందో తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు.ప్రతి ఒక్కరు ఈ సర్వేకు సహకరించాలని ఎలాంటి అపోహలకు తావివ్వకూడదని అన్నారు.ఈ సమగ్ర ఇంటింటి సర్వే 15 రోజుల్లో పూర్తవుతుందని,ఆ తదుపరి పది రోజులలో సమగ్ర కుటుంబ సర్వే డేటాను ఎంట్రీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా విడిచి పెట్టవద్దని అన్ని కుటుంబాలను సమగ్రంగా వివరాల సేకరణ చేయాలని కలెక్టర్ ఎన్యుమరేటర్లను ఆదేశించారు.ముందుగా రెండు కుటుంబాల్లో సర్వే జరుగుతున్న తీరును పరిశీలించి ఎన్యుమరేటర్లకు తగు సూచనలు,సలహాలు ఆయన ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం తహశీల్దార్ సునీత,సర్వే సిబ్బంది,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో సగర విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ







**సగర విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారం అందిస్తాం..**

**రామయంపేట,నవంబర్10(సూర్యరేఖ)** రామాయంపేట శ్రీ చిత్తారమ్మ దేవాలయం ఆవరణలో ఆదివారం సగర విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు.రాష్ట్రీయ గ్రామీణ సంస్కృతి సగర మిషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సగర యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మర్క సురేష్ సగర - నవీన దంపతులు రాష్ట్ర వ్యాప్తంగా సగర విద్యార్థులకు ఉచితంగా ఈ బ్యాగుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా రామాయంపేటలోని సగర విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మర్క నగేష్ సగర మాట్లాడుతూ...ఈ కార్యక్రమాన్ని చేపట్టిన మర్క సురేష్ సగర నవీన సగర దంపతులకు రామాయంపేట సగర సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సగర సంఘం ప్రధాన కార్యదర్శి మర్క నగేష్ సగర,సగర యువజన సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాసాయిపేట పోచయ్య సగర, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రామారపు యాదగిరి సగర,స్థానిక సగర సంఘం అధ్యక్షులు మర్క భూమయ్య సగర,సంఘం నాయకులు దోమకొండ సిద్దరాములు సగర,మర్క గంగారాం సగర,రేవెల్లి సురేష్ సగర,సంఘ సభ్యులు దోమకొండ చిన్న సిద్ధరాములు సగర,మర్క అజేశ్ సగర,రామారపు రాజేష్ సగర,రామారపు ఆనంద్ సగర,పాడిశెట్టి సిద్దారాములు సగర,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనవసరంగా మాట్లాడితే ఊరుకునే ప్రసక్తి లేదు

**ఖబర్దార్ హరీష్ రావు..**

**కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**

**నాగులగారి మల్లేశం గౌడ్**

**కొల్చారం,నవంబర్10 (సూర్యరేఖ)** కొల్చారం మండల కేంద్రంలో రైతు గర్జన ధర్నాలో మాజీ మంత్రి హరీష్ రావు,స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిలు సిఎం రేవంత్ రెడ్డిపై చేసిన అనుచిత వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు. నాగులగారి మల్లేష్ గౌడ్ తెలిపారు.ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర స్వపరిపాలనలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఎంత మందికి కల్పించారని ప్రశ్నించారు. నిధులు నీళ్లు నియమాకాలపై మొదలైన ఉద్యమాన్ని తన స్వప్రయోజనాల కోసం అమాయకమైన తెలంగాణ ప్రజలను ఉద్యమంలో ఉసిగొల్పి వారి బలిదానాలపై పునాదులు వేసుకొని 9 ఏళ్ళు రాజ్యమేలిన మీరు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాట్లాడే నైతిక హక్కు మీకు లేదని ఆరోపించారు.ఏనాడు నిధుల, నిరుద్యోగుల తెలంగాణ పునర్నిర్మాణం కోసం ఆలోచించకుండా తన కుటుంబ భోగభాగ్యాల కోసం పదవుల కోసం ఆరాటపడ్డ చరిత్ర మీ బీఆర్ఎస్ పార్టీదని ఆయన మండిపడ్డారు. తెలంగాణ తల్లి సోనియమ్మ తెలంగాణ ఇవ్వకుంటే ఇప్పటివరకు అనుభవించిన మీ పదవులు, హోదాలు, ఆస్తులు ఎక్కడివని ప్రశ్నించారు.ఖబర్దార్ హరీష్ రావు జిల్లా ఇంచార్జి మంత్రిగా ఉండి నర్సాపూర్ అసెంబ్లీకి ఒరగా బెట్టిందేమిలేదని ఆయన విమర్శించారు.నీ ముసలి కన్నీరుకి ఏ రైతు,ఏ నిరుద్యోగి,ఏ తెలంగాణ మేధావులు,తెలంగాణ అభిమానులు కానీ ఎప్పుడూ కూడా నమ్మరని తెలిపారు.బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కేసీఆర్ నాయకత్వాన్ని నమ్ముకుని మిమ్మల్ని గెలిపించిన తొమ్మిదేళ్ల అధికారమిచ్చిన ప్రజలకు మీరు ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. ఇదే కేసిఆర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో చిన్న ఘనపుర్ ఆయకట్టుకు రూ.100 కోట్లు వెచ్చించి,తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచిన ఏడుపాయల వనదుర్గా మాతకు వంద కోట్ల నిధులు ఇస్తామని చెప్పిన అ వంద కోట్ల రూపాయలు ఏమైయ్యాయన్నారు.అట్టి నిధులు ఎక్కడ ఖర్చు పెట్టారో చెప్పాలన్నారు.స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ మంత్రి హోదాలో కొల్చారం మండలంలో ఉద్యమ నాయకులను,ప్రజలను ఉద్యోగులను అరెస్టు చేసి నిర్బంధం పెట్టి రచ్చబండ కార్యక్రమం నిర్వహించిన సంగతి మీకు గుర్తు లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.10 ఏళ్ల అధికారంలో ఉండి కొల్చారం మండలానికి ఒరగబెట్టింది ఏమి లేదని ఆయన ఆరోపించారు.మీ కళ్ళబోతుల్ని మాటలు మాట్లాడడం మానేసుకొని కొల్చారం అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. గడిచిన ఎనిమిది నెలల కాలంలో మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో రెండు కోట్లల నిధులు తెచ్చి




పలు గ్రామాల్లో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రిపై ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఎంతటి వారైనా వదలమని తెలంగాణ కాంగ్రెస్ వాదిగా కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ హెచ్చరించింది.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యంగారి గోవర్ధన్,ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవన్నగారి శేఖర్, కొల్చారం మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అక్రమ్,కొల్చారం గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీశైలం,డాక్టర్ బాలరాజ్,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోగిపేట విట్టల్ గౌడ్,అట్లూరి అనిల్ కుమార్,వరిగుంతం మాజీ సర్పంచ్ శ్రీకాంత్ స్వామి, అప్పాజీపల్లి జీ గ్రామశాఖ అధ్యక్షులు ఫహజ్ , మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అరిగే కిష్టయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి.

**రహస్యంగా పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు..**

**పరారీలో మరొక ఇద్దరు వ్యక్తులు..**

**రూ 11,560 నగదు,4 సెల్ ఫోన్లు స్వాధీనం..**



**పెద్దపల్లి,నవంబర్10(సూర్యరేఖ)**రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ తుర్కల మద్దికుంట గ్రామ శివారులోని బొజ్జమర్లగుట్ట స్థలంలో రహస్యంగా పేకాట ఆడుతున్నారనే విశ్వాసనీయ సమాచారం మేరకు పెద్దపల్లి టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు,పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ రామస్వామి, టాస్క్ ఫోర్స్ సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపైన రైడ్ చేసి నలుగురు వ్యక్తులను పట్టుకున్నారు.వారి వద్ద నుండి రూ.11,560 నగదు,నాలుగు మొబైల్ ఫోన్లు,పేక ముక్కలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.పట్టుకున్న నిందితుల్లో కళ్లెం జితేందర్ రెడ్డి,వట్టు లక్ష్మీనారాయణ,ఇప్పలపల్లి రవీందర్,దుగ్గంపూడి రవీందర్ రెడ్డిలుగా తెలిపారు.పరారీలో ఉన్న నిందితులు సది,నాగరాజు లుగా తెలిపారు.పట్టుబడిన వ్యక్తులను,స్వాధీనం చేసుకున్న నగదు,సెల్ ఫోన్ల, పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం పెద్దపల్లి పోలీస్ స్టేషన్ లో అప్పగించామన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడు ప్రవీణ్




**బెల్లంపల్లి,నవంబర్10(సూర్య రేఖ)** తన చిన్ననాటి స్నేహితుడి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్య డు రేణిగుంట్ల ప్రవీణ్ ఆర్థిక సాయం అందించి చేయితనందించారు.బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్ బస్తీకి చెందిన గద్దెల శ్రీనివాస్ ఇటీవల మృతి చెందగా ఆదివారం ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. తన స్నేహితులతో కలిసి రూ.50 వేల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.అదేవిధంగా ఈ కుటుంబానికి ఎప్పుడు ఎలాంటి సహాయం కావాలన్నా అన్ని విధాలుగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

## రామచంద్రపురం గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం

**మానవత్వం చాటిన మంత్రి పొన్నం ప్రభాకర్**

**దగ్గరుండి క్షతగాత్రులను అంబులెన్స్ లో తరలింపు**

**క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లతో ఫోన్లో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్**



**సిద్దిపేట,నవంబర్10(సూర్యరేఖ)** సిద్దిపేట జిల్లా కుకునూరు పల్లి మండలం రామచంద్రాపురం శివారులో డీసీఎం డ్రైవర్ ఆకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో ఆటో ఢీకొన్న ఘటన కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రామచంద్రాపురం గ్రామ శివారులో చోటుచేసుకుంది.. కుకునూరుపల్లి ఎస్ఐ పి.శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి సిద్దిపేట వైపు వెళ్తున్న ప్యాసింజర్ ఆటోను డీసీఎం డ్రైవర్ ఎండీ షాకీర్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ ఎలాంటి సిగ్నల్స్ ఇండికేషన్స్ వేయకుండా ఆకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో వెనుక నుంచి వస్తున్న ప్యాసింజర్ ఆటో డీసీఎం వెనుక భాగంలో ఢీకొట్టడంతో కనకవ్వ,స్వప్న,పద్మ,డ్రైవర్ దావూద్ లకు తీవ్ర గాయాలయ్యాయి. డీసీఎం డ్రైవర్ మీద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని కుకునూరుపల్లి పోలీసులు తెలిపారు.

**దాతృత్వం చాటిన మంత్రి పొన్నం ప్రభాకర్...**

హైదరాబాద్ నుంచి సిద్దిపేట వైపు వెళ్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ కాన్వాయ్ ను ఆపి ప్రమాదం జరిగిన క్షతగాత్రులను దగ్గరుండి అంబులెన్స్ లో గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లతో మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్లో మాట్లాడారు.

## కుకునూరు పల్లి మండలంలో సమగ్ర సర్వేను పరిశీలించిన తహశీల్దార్ మల్లికార్జున్ రెడ్డి,ఎంఈఓ బి.సత్తయ్య



**సిద్దిపేట,నవంబరు10(సూర్య రేఖ)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక రాజకీయ కుల గణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని కుకునూర్ పల్లి తహసీల్దార్ మల్లికార్జున్ రెడ్డి,ఎంఈఓ బి.సత్తయ్య సూచించారు. కుకునూరుపల్లి మండలం లకుడారం,మెదినీపూర్ గ్రామాల్లో జరుగుతున్న సర్వే తీరును అదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కుటుంబ వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని సూచించారు. నమోదు చేయడంలో సందేహాలుంటే పై అధికారులకు తెలుపాలన్నారు. ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు వివరాలు అందించి సహకరించాలని ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిహెచ్.రవి ఎన్యుమ రేటర్లు పాల్గొన్నారు.

# సొంత తమ్ముడు తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వలేదని మనోవేదనతో కొడుకు, కూతురుతో కలిసి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి





**సిద్దిపేట,నవంబర్10(సూర్య రేఖ)** సొంత తమ్ముడు తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వలేదనే మనోవేదనతో వ్యక్తి తన పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సిద్దిపేట పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం..సిద్దిపేట పట్టణానికి చెందిన తేలు సత్యం చిన్నతనం నుంచి ఎంతో కష్టపడుతూ తన తమ్ముడైన శ్రీనివాసును చదివిస్తూ,మరో పక్క తన కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం సాగించాడు. ఈ క్రమంలో సత్యం భార్య చనిపోయింది.అయినా కూడా గుండె నిబ్బరంతో రెండో పెళ్లి చేసుకొని కుటుంబ భారాన్ని మోసుకుంటూ, అన్నీ తానై తమ్ముడిని ఒక ప్రభుత్వ ఉద్యోగిగా మార్చడమే కాకుండా తమ్ముడికి ఆర్థికంగా భరోసనిస్తూ అప్పుగా ఐదున్నర లక్షలు డబ్బులు అందించాడు. తాను ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నానని తిరిగి తన డబ్బులు ఇవ్వాలని,అలాగే ఇంటి విషయంలో కూడా ఏదో ఒక విషయం మాట్లాడుకొని సర్దుబాటు చేసుకోవాలని అడగగా నీ డబ్బులు నీకు ఇవ్వనని బెదిరించడమే కాకుండా,అవసరమైతే నీకిచ్చే డబ్బులతో నిన్ను చంపిస్తానని తమ్ముడు శ్రీనివాస్ బెదిరించాడు.ఎంతో చేసినా తన తమ్ముడు తనను ఈ విధంగా నానా బూతులు తిడుతున్నాడని మనోవేదనకు గురైన సత్యం తనతోపాటు ఇద్దరు పిల్లలను ఇంటి నుండి తీసుకొని వెళ్ళి, చింతలచెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.తాను ఆత్మహత్య ఎందుకు చేసుకుంటున్నానో ఆ వివరాలన్నీ సూసైడ్ నోట్ రాసి,సెల్ఫీ వీడియోలో చిత్రీకరించి చింతలచెరువులో దూకి చనిపోయాడు.తన భర్త, కూతురు, కొడుకు చావుకు కారణమైన మరిది శ్రీనివాసును కఠినంగా శిక్షించాలని తనకు న్యాయం చేయాలని సత్యం భార్య పోలీసులను ఆశ్రయించింది. శిరీష తన భర్త,కూతురు,కొడుకు దగ్గర కూర్చుని ఏడుస్తుండటంతో స్థానికులు కన్నీటి పర్యంతమయ్యారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# నేడు మైలార్ దేవుపల్లి,షాపూర్,ఇబ్రహీంభాగ్ లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం


**రాజేంద్రనగర్/శంషాబాద్/గండిపేట** మైలార్ దేవ్ పల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని మైలార్ దేవుపల్లి,బృందావన్ కాలనీ విద్యుత్ ఫీడర్ల పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం టాటానగర్ బృందావన్ కాలనీ ప్రగతి కాలనీ మోడల్స్ కాలనీ మైలార్ దేవుపల్లి గ్రామం,రామకృష్ణ హిల్స్ ప్రాంతాలలో సోమవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.

**మణికొండలో..**

ఇబ్రహీంభాగ్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని మణికొండ విద్యుత్ సబ్టేషన్ పరిధిలో సోమవారం విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించటానికి ఉదయం 10 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు శివాజీ నగర్ సెక్రటేరియట్ కాలనీ,సుందర్ గార్డెన్,గోల్డెన్ టెంపుల్,పైపులైన్ రోడ్డు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ కె.సంతోష్ కుమార్ తెలిపారు.ఈ విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

**షాపూర్ సెక్షన్ లో..**

శంషాబాద్ మండలంలోని షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని మల్కారం విద్యుత్తు సబ్టేషన్ పరిధిలో వివిధ మనమత్తుల నిమిత్తం సోమవారం సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు.సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3.గంటల వరకు



మల్కారం విద్యుత్ సబ్టేషన్ పరిధిలోని మల్కారం, నానాజీ పూర్, రాయన్నగూడ, కవెలిగూడ, రామాంజపురం, బోటి గూడ గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడు తుందని సూచించారు.ఈ అంతరాయానికి వినియోగ దారులు సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

# మాజీ సీఎం కేసీఆర్ పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వాక్యాలు సమాజం తలదించుకునేలా ఉన్నాయి

**మూసీ నది ప్రక్షాళన కంటే ముందు మీ కంపునోరు ప్రక్షాళన చేసుకోండి**

**తెలంగాణ స్టేట్ యూత్ వింగ్ అధ్యక్షులు జుబేర్ పాషా**

**సిద్దిపేట,నవంబర్10(సూర్య రేఖ)** తెలంగాణ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం చావు నోట్లో తలపెట్టి అహింసా మార్గంలో 14 ఏళ్లు పోరాటాన్ని కొనసాగించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన చరిత్రకారుడు కేసీఆర్ అని తెలంగాణ స్టేట్ యూత్ వింగ్ అధ్యక్షులు జుబేర్ పాషా అన్నారు.ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్లో ఆయన ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..కేసీఆర్ పాలనలో రాష్ట్ర ప్రజలకు ఎలాంటి కష్టాలు చూడలేదని రైతుల సంక్షేమం కోసం సాగునీరు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి రైతు కన్నుల్లో కన్నీళ్లు తుడిచిన కర్షకుడు కేసీఆర్ అని అన్నారు. కాంగ్రెస్ పాలనలో తాగడానికి బిందెడు నీళ్లు లేక మూసీ నదిలోని మురికి నీరు తాగిన ప్రజలు కేసీఆర్ చేపట్టిన మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగినీరు అందించారన్నారు.వ్యవసాయం బాగుంటే రైతు బాగుంటాడనే ఆలోచనతో రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని కేసీఆర్ పాలనలో ఏ ఒక్క రైతన్న ఆత్మహత్య చేసుకున్నారా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు.నేతల,నేతన్నల సంక్షేమం కోసం ప్రతి బతుకమ్మ పండుగకు నేత కార్మికులతో నేసిన చీరలను పంపిణీ చేశారని గ్రామీణ ప్రాంత ప్రజల కోసం కార్పొరేట్ స్థాయి వైద్య సౌకర్యాలు అందించడం కోసం ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఆసుపత్రులను ఏర్పాటు చేశామన్నారు. అందరికీ ఉచిత విద్య అందాలనే ఉద్దేశంతో



కేజీ టు పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తూ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.తెలంగాణ ఆడప డుచులకు అన్నగా మేనమామగా అన్ని రకాల సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేసీఆర్ దేనని, కేవలం ముఖ్యమంత్రి పదవి పొందామని అహంకారంతో మాజీ సీఎం కేసీఆర్ పై కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని నిజంగా తెలంగాణ ప్రజల మీద మీకు ప్రేమ ఉంటే ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలు అమలు చేసి చూపించాలని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ పై చేస్తున్న ఆరోపణలు మానుకోవాలన్నారు.లేకుంటే తెలంగాణ ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని జుబేర్ పాషా తెలిపారు.

## విశ్వహింద్ పరిషత్ ఆధ్వర్యంలో రక్తదానం

**శిభిరాన్ని ప్రారంభించిన చేగుంట ఎస్సై చైతన్య రెడ్డి**



**చేగుంట,నవంబర్10(సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో హుతాత్మ దివస్ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కే జీ ఎస్ హాస్పటల్ లో రక్తదాన శిభిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి పరిసర ప్రాంతాల నుంచి యువత పెద్ద ఎత్తున కదిలి నా దేశం,నా ధర్మం,నా రక్తం అనే నినాదంతో రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి,పుట్టి మల్లేశం,మెదక్ విభాగ్ సంఘటన మంత్రి పబ్బ సత్యనారాయణ,జిల్లా అధ్యక్షులు నీల శ్యాంజి,జిల్లా కార్యదర్శి రామానుజపురం ప్రభాకర్,జిల్లా సహకార దర్శి భువనగిరి నాగరాజు,జిల్లా బజరంగ్దళ్ దూడ రవీందర్,జిల్లా సప్తయిక ప్రముఖ సంయోజక్ సోమ సురేష్,ప్రఖండ అధ్యక్షులు దుర్గం నవీన్ గౌడ్,ప్రఖండ బజంగల్ సంయోజక్ దాసరపు ఆంజనేయులు,చేగుంట ప్రఖండ వి హెచ్ పి కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**చేగుంట,నవంబర్10(సూర్య రేఖ)** మెదక్ జిల్లా చెగుంట మండలం వడియారం గ్రామంలో గోల్డెన్ ఫంక్షన్ హాల్లో ఆకుల వారి పెండ్లికి హాజరై నూతన వదువరులను దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ గౌడ్,చేగుంట మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,విజయపాల్ రెడ్డి,సోలిపేట ప్రసాద్,చేగుంట నార్సింగ్, మండలాల సీనియర్ నాయకులు,వివిధ సంఘాల అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు రాజకీయ అరంగేట్రం చేసి 25యేండ్లు

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ**

**సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు**




**ముత్తారం/పెద్దపల్లి, నవంబర్ 10 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రాజకీయ అరంగేట్రం చేసి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. అందులో భాగంగా టపాసులు కాల్చి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,మండల రవీందర్,బర్ల రాజులు మాట్లాడుతూ.. గడచిన 25 సంవత్సరాల నుంచి తన తండ్రి స్వర్గీయ శ్రీపాదరావు ఆశయాలను నెరవేరుస్తూ ఎల్లవేళలా ప్రతినిత్యం మంథని ప్రాంత అభివృద్ధికి దోహదపడుతూ శ్రీధర్ బాబు,తన సోదరుడు శ్రీను బాబు అహర్నిశలు కష్టపడి అడవి శ్రీరాంపూర్ గ్రామాన్ని ప్రత్యేక చొరవతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నార ని అన్నారు.అందుకు అడవి శ్రీరాంపూర్ గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాంద్ పాషా,తాండ్ర మల్లేష్, లక్కం ప్రభాకర్,మండల రవీందర్,తోడేటి శశికుమార్,గట్టు సదయ్య,భూపలి సుదర్శన్, చొప్పరి రాజాలు,సందెల సదయ్య,సల్పాల ఐలయ్య,నాంసాని సది,అకోజు అశోక్, తుమ్మల సదయ్య,శీల రమేష్,మూగ సంపత్,కలవెన సదయ్య,ఎడ్ల మొగిలి, నిమ్మతి రవీందర్,మారం వెంకన్న,రామ్ రాజయ్య,ఉప్పు శంకర్,మండల సమ్మయ్య,బైరి రాజ కొమురయ్య,చిలుము స్వామి,గూడెపు బుజేందర్,యువ నాయకులు సాద స్వామి, లక్కం రాజు,బర్ల రాజు,బర్ల శివ,కంచం సంతు,గఫూర్,సందెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సుల్లో రెట్టింపైన మహిళా ప్రయాణికులు

**హైదరాబాద్ :** తెలంగాణ ఆడబిడ్డల ఆకాంక్షలను నెరవేర్చాలనే మంచి ఉద్దేశంతోనే 'మహాలక్ష్మి' పథకాన్ని ప్రకటించామని సీఎం రేవంత్ వెల్లడించారు. ప్రస్తుతం ఆడపిల్లలు, మహిళలు ఫ్రీ బస్సు సౌకర్యాన్ని చక్కగా వినియోగించుకుంటున్నారని అన్నారు. బస్సుల్లో ప్రయాణిస్తున్న ఆడి పిల్లలపై ఓ నెటిజన్ ట్వీట్ చేశారు. 'నమస్కారం రేవంత్ రెడ్డి సార్.. ఈ పిల్లలు మహాలక్ష్మి పథకాన్ని ఉపయోగించుకుని గ్రౌండ్‌కు వెళ్లి చక్కగా గేమ్స్ నేర్చుకుంటున్నారు. మహాలక్ష్మి పథకం ఆడపిల్లలు చాలా ధైర్యంగా ముందుకు వెళ్లటానికి ఉపయోగపడుతుంది సార్. మీకు ధన్యవాదాలు సార్.' అని ట్వీట్ చేసారు.ఈ ట్వీట్‌కు సీఎం రేవంత్ రిప్లయ్ ఇచ్చారు. ఈ మహాలక్ష్ములను చూస్తుంటే తమ ప్రభుత్వ ఉద్దేశం నెరవేరుతోందని అర్థమవుతోందన్నారు. చాలా సంతోషంగా ఉందని.. వీరు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు రేవంత్ ఇంట్రెస్టింగ్ ట్వీట్ చేశారు. 'ఆడబిడ్డల ఆకాంక్షలను నెరవేర్చాలన్న సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ "మహాలక్ష్మి" పథకాన్ని ప్రకటించింది. ఈ మహాలక్ష్ములను చూస్తుంటే.. ఆ పథకం ఉద్దేశం నెరవేరుతోందన్న విషయం అర్థమవుతోంది. చాలా సంతోషం. ఆ పిల్లలు భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని, వారి లక్ష్యాలను చేరాలని ఆకాంక్షిస్తున్నాను.' అని రేవంత్ ట్వీట్ చేశారు.కాగా, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని కాంగ్రెస్ ఎన్నికల ముందు హామీ ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే ఫ్రీ బస్ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ ఉచిత బస్సు పథకం కింద మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లు రాష్ట్రంలో ఎక్కిడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా బస్సుల్లో ప్రయాణించవచ్చు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు







**నిజాంపేట,నవంబర్10(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని శ్రీ రేణుక మాత ఫంక్షన్ హాల్ లో ఎంఎస్ఎస్ఓ మండల ఇంచార్జ్ వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ అన్నయ్య నగేష్ గౌడ్, సోనియా,లకుమార్తె శ్రితిక పుట్టినరోజు వేడుకలకు ఆదివారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాతి లక్ష్మాగౌడ్ అన్నయ్య కుమారుడు నాతి సందీప్ గౌడ్,సుచరిత,ల విందు కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నసీరుద్దీన్ అన్నయ్య మైనోద్దీన్ కు గుండె సంబంధిత ఆపరేషన్ కావడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి మైనోద్దీన్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ధైర్యంగా ఉండాలని వారి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుప్రభాత రావు,మారుతి,పంజా మహేందర్,చప్పెట ముత్యం రెడ్డి,రమేష్ రెడ్డి,రవీందర్ రెడ్డి, దేమేయాదగిరి,మసూద్ అలీ, వై.వెంకటేశం,ఆకుల బాలయ్య, కొమ్మాట బాబు,నాగరాజు భాస్కర్ గౌడ్, మధుసూదన్ రెడ్డి,బాజా రమేష్,కాకి రాజయ్య, వినోద్ నాయక్,శ్రీనివాస్ నాయక్, రామచందర్ నాయక్, బండారి ఎల్లం,వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్, రాజిరెడ్డి,జెల్లా లక్ష్మణ్ గౌడ్, లింగం గౌడ్, మెట్టు వెంకట్, రవి, అల్లాడి వెంకటేష్, సులేమాన్,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ హెూంమంత్రి టి.దేవేందర్‌గౌడ్ కు మై జర్నీ బుక్ ను అందించిన ఏఐటీయూసీ నాయకులు..



**రాజేంద్రనగర్,నవంబర్08** తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసు రత్నం,రాష్ట్ర కార్యదర్శి రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి,ఎల్బీనగర్ జోన్ మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.మద్దిలేటి,లు మాజీ హెూం మంత్రి,మాజీ రాజ్యసభ సభ్యులు తూళ్ల దేవేందర్ గౌడ్ ను తుక్కుగూడలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.తూళ్ల దేవేందర్ గౌడ్ మున్సిపల్ సంఘం నాయకులకు ఆయన చేతుల మీదుగా జీవిత చరిత్ర (మై జర్నీ) బుక్ ను అంద జేశారు.ఆయన రాజకీయాల్లో ఏ విధంగా ఎదిగాడో పుస్తకంలో లిఖితపూర్వకంగా రాయడం జరిగిందన్నారు.

## బెల్లంపల్లి, హనుమాన్ బస్తీలో సమగ్ర కుటుంబ సర్వే షురూ

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్**





**బెల్లంపల్లి,నవంబర్10(సూర్య రేఖ)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ముందు చూపుతో రాష్ట్రంలో కుటుంబ సమగ్ర సర్వే కార్యక్రమాన్ని చేపట్టడం శుభపరిణామమని 33వ వార్డు కౌన్సిలర్ పోలు ఉమాదేవి శ్రీనివాస్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు 33వ వార్డు కౌన్సిలర్ పోలు ఉమాదేవి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హనుమాన్ బస్తీలో సోమవారం సర్వే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఈ సర్వే వల్ల ఎవరికి నష్టం ఉండదని ప్రతిపక్షాల ఆరోపణలు ప్రజలు పట్టించుకునే పరిస్థితులల్లో లేరని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఆర్పీ,అరుణ అంగన్వాడీ టీచర్ పద్మ,సర్వే సూపర్ వైజర్,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోలు శ్రీనివాస్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గోనె సంచుల గోదాంలో షాక్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం




**నిజాంపేట,నవంబర్10(సూర్యరేఖ)** మండల కేంద్రంలో అర్ధరాత్రి షాట్ సర్క్యూట్‌తో గొనే సంచుల గోదాంలో సర్క్యూట్ తో అగ్నిప్రమాదం సంభవించింది.గోనె సంచులతోపాటు లేడీస్ ఎంపోరియంకు సంబంధించిన వస్తువులు,దుకాణ సామాగ్రి దగ్ధమయ్యాయి.ఈ మేరకు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...గ్రామానికి చెందిన భార్థాన్ వ్యాపారి చంద్రశేఖర్ గోదాంలో రాత్రి 10 గంటల సమయంలో షాట్ సర్క్యూట్ తో మంటలు రావడంతో స్థానికులు గమనించి అగ్ని మాపక కేంద్రానికి సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్ ద్వారా మంటలను ఆరిపారు.ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై శ్రీనివాస్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని సిబ్బంది,గ్రామ యువకులు స్థానికులు కలిసి కాలిపోయిన సంచులను చాకచక్యంగా బయటకు తీయించారు.ఈ అగ్ని ప్రమాదంలో ఇంటి యజమాని కుమారుడు నిహార్ కాలుకు గాయాలయ్యాయి. అలాగే ఈ ప్రమాదంలో 10 వేల గోనె సంచులు,లేడీస్ ఎంపోరియం చీరలు, గిఫ్ట్ లు,ఫర్నిచర్, ధ్వంసం కావడంతో సుమారు రూ.5 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని కుటుంబ సభ్యులు బోరున విలపించాడు.అగ్ని ప్రమాదంలో ఆస్తి నష్టం వాటిల్లిన కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు వేడుకున్నారు. అగ్గిమాపక సిబ్బంది ప్రవీణ్,బాబు,చంద్ర గౌడ్,పాల్గొన్నారు.

## వ్యవసాయ,ఉద్యాన కోర్సులలో ఏర్పడిన రెగ్యులర్ కోట సీట్ల ఖాళీల భర్తీ

**ఈనెల 18 నుంచి మూడవ దశ కౌన్సెలింగ్..**




**రాజేంద్రనగర్,నవంబర్10** వ్యవసాయ,ఉద్యాన డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం జరుగుతున్న స్పెషల్ కోట మొదటి దశ కౌన్సిలింగ్ ఆదివారంతో పూర్తయింది.రెండు దశల్లో జరిగిన రెగ్యులర్ కోట కౌన్సిలింగ్,అలాగే ఆదివారంతో పూర్తయిన మొదటి దశ స్పెషల్ కోట కౌన్సిలింగ్ తర్వాత వ్యవసాయ, అనుబంధ కోర్సుల్లో సుమారు 213 ఖాళీలు ఏర్పడినట్లు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డి.శివాజీ తెలిపారు.ఈ కోర్సుల్లో ఏర్పడిన ఖాళీల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బీఎస్సీ (హానర్స్) అగ్రికల్చర్ - 80,బీవీఎస్సీ - 08,బీఎస్సీ(హానర్స్) హార్టికల్చర్ -70 బీఎస్సీ కమ్యూనిటీ సైన్స్ - 40, బిటెక్ ఫుడ్ టెక్నాలజీ -15,ఈనెల 18 నుంచి జరిగే మూడవ దశ కౌన్సిలింగ్ ద్వారా ఈ కోర్సులలో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయనున్నట్లు రిజిస్ట్రార్ తెలిపారు.మూడవ దశ కౌన్సిలింగ్ షెడ్యూలు, వివిధ కోర్సుల్లో ఏర్పడిన ఖాళీలు తదితర వివరాలు విశ్వవిద్యాలయ వెబ్సైట్ లో పొందవచ్చు అని ఆయన వివరించారు.మెరిట్ ఆధారంగానే వ్యవసాయ, ఉద్యాన, వెటర్నరీ విశ్వవిద్యాలయంలోని డిగ్రీ కోర్సులలో ఏర్పడిన రెగ్యులర్ కోట ఖాళీలను భర్తీ చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని డిగ్రీ కోర్సుల ప్రవేశాల్లో ఎలాంటి మధ్య దళారుల ప్రమేయం ఉండదని వారి మాయ మాటలు నమ్మి విద్యార్థులు,వారి తల్లిదండ్రులు మోసపోవద్దని ఆయన సూచించారు.

## తిరుమల వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్





**రాజేంద్రనగర్,నవంబర్08** కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మణికొండ మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి దర్శించుకున్నారు.ఆదివారం ఉదయం వీఐపీ విరామ సమయంలో స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.వేంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపించారు.దర్శనానంతరం వీరిని ఆలయ అర్చకులు రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వదించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్ధ ప్రసాదాలు అందజే శారు.నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆ ఏడుకొండల స్వామిని కోరుకున్నానని వెల్లడించారు. వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న వారిలో కౌన్సిలర్లు రామకృష్ణారెడ్డి,కావ్య శ్రీరామ్,శైలజ తదితరులు పాల్గొన్నారు.

## అప్పు తీర్చమన్నందుకు చంపేశాడు..



**రాజేంద్రనగర్,నవంబర్ 10** అవసరానికి అప్పుగా ఇచ్చిన సొమ్మును తిరిగి చెల్లించమని అడగటమే ఆ వ్యక్తికి పాలిట మరణ శాసనమైంది.సాయం చేసిన బావ అప్పు తిరిగి ఇవ్వమన్నందు కు బామ్మర్ది అతి దారుణంగా హత్య చేశాడు.ఈ విషాదకర సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధి వట్టెపల్లి షమాకాలనీలో చేటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి.సైఫ్ (42) అలియాస్ సాబెర్ టీవీ మెకానిక్ పని చేస్తూ ఉంటాడు.ఇతని బావమరిది గౌస్ నగర్ ఉండే ఇస్మాయిల్ ఆటో డ్రైవర్ కు గత కొన్ని రోజుల క్రితం 2 లక్షలు అప్పుగా ఇచ్చాడు.గత కొంత కాలంగా అప్పు కట్టడం లేదు.కాగా,అప్పు తిరిగి ఇవ్వమని గత కొన్ని రోజులుగా ఒత్తిడి చేస్తున్నాడు. దీంతో సైఫ్‌ను ఇస్మాయిల్ ఆదివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో తలపై బండ రాయితో మోది అతి దారుణంగా హత్య చేశాడు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.అలాగే హత్య చేసిన నిందితుడు ఇస్మాయిల్ ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కొనసాగుతున్న కుటుంబ సమగ్ర సర్వే..




**నిజాంపేట,నవంబర్10(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా కుల గణన కుటుంబ సమగ్ర సర్వే కార్యక్రమంలో భాగంగా అధికారులు ఇంటింటికి తిరుగుతూ కుటుంబ సభ్యుల వివరాల సేకరిస్తున్నారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో ఆదివారం సర్వే చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి కుటుంబ సమగ్ర సర్వే విజయవంతంగా కొనసాగు తుందన్నారు.గ్రామాలలో సర్వే వచ్చిన అధికారులకుఇంటి యజమాని ఆధార్ కార్డు,రేషన్ కార్డ్,పట్టా పాసుబుక్,వివరాలను అందించాలని. కుటుంబ సభ్యుల వివరాలు తెలపాలని అధికారులకు సహకరించాలని సూచించారు.

## లక్ష దీపోత్సవాన్ని విజయవంతం చేయాలి

**చైర్మెన్ శ్వేతా శ్రీధర్**



**బెల్లంపల్లి,నవంబర్10(సూర్య రేఖ)** బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,రమా దంపతుల ఆధ్వర్యంలో ఏఎంసీ గ్రౌండ్లో కార్తీక మాసం లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని నియోజకవర్గం ప్రజలు విజయవంతం చేయాలని మున్సిపల్ ఛైర్ పర్సన్ జక్కుల శ్వేత శ్రీధర్ పిలుపునిచ్చారు.సోమవారం నిర్వహించనున్న లక్ష దీపోత్సవానికి నియోజకవర్గం ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని తెలిపారు.హరిహర కళ్యాణ మహెూత్సవం,లక్ష్మీపార్వతుల కళ్యాణ మహెూత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.లోక కళ్యాణం కొరకు అందరు బాగుండాలని,సంకల్పంతో ఈ కార్యక్రమం చేయడం జరుగుతుందని దీనికి ప్రజలందరూ సహకరించాలని నియోజకవర్గ ప్రజలు భారీ ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

## భగలాముఖి పీఠంలో అష్టమి పూజలు

**పాల్గొన్న భక్తులు**



**కామారెడ్డి,నవంబర్10(సూర్య రేఖ)** భక్తిశ్రద్ధలతో బగలాముఖి పీఠం అమ్మవారిని పూజిస్తే అమ్మవారి అనుగ్రహం భక్తులపై ఉంటుందని పీఠం నిర్వాహకులు క్రాంతి పటేల్ అన్నారు.కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని బగలాముఖి పీఠంలో అమ్మవారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అష్టమి పూజ నిర్వహించారు. పీఠం నిర్వాహకులు క్రాంతి పటేల్ ఆధ్వర్యంలో ఉదయం నుంచి వివిధ పండ్ల రసాలతో అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.క్రాంతి పటేల్ మాట్లాడుతూ.. అమ్మవారిని పూజిస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన భక్తులతో పాటు తెలంగాణలోని వివిధ జిల్లాల మండలాలకు చెందిన వేలాదిమంది భక్తులు,స్థానికులు అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గంలో దేవాలయాల జోలికొస్తే ఊరుకునేది లేదు





**ఆలయాలపై దాడులకు తెగబడిన వారిని కఠినంగా శిక్షించాలి..**
**రాజేంద్రనగర్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి**

**రాజేంద్రనగర్,నవంబర్08** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో దేవాలయాల జోలికొస్తే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదని బీజేపీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే,మైలార్ దేవులపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.గత కొన్ని రోజులుగా నియోజకవర్గంలోని ఆలయాల పై జరుగుతున్న దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు.ఈ మేరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిని కలిసి నియోజకవర్గంలో దేవాలయాల పై జరుగుతున్న వరుస సంఘటనలు,దాడుల గురించి ఆయనకు వివరించారు.ఈ సందర్భంగా కంటెస్టెంట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గంలో అసమర్థుల కారణంగా ఆలయాలలో విగ్రహాలపై దాడులు హేయమన్నారు. ఇతర వర్గాల ప్రజల మనోభావాలను కించపరిచేలా ఎవరూ ప్రవర్తించవద్దన్నారు. ఇలాంటి దాడులకు తెగబడి ప్రజలను భయాందోళనలకు గురి చేయాలని చూస్తే సహించేది లేదన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు అధికారులను కలిసి ఫిర్యాదు చేశామన్నారు.తప్పు చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని,చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.కొంత మంది మతోన్మాదశక్తులు దాడులకు పాల్పడుతూ మత కల్లోలాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. కొద్ది రోజుల్లోనే హైదరాబాద్ నగరంలో ఇది నాలుగో ఘటన అని గుర్తు చేశారు.మతి స్థిమితం లేని వారు హిందూ దేవాలయాలపై దాడులు చేస్తున్నారని పోలీసులు చెప్పడం సరి కాదన్నారు.దోషులు ఎంతటి వారైనా అరెస్ట్ చేసి,వారి వెనుక ఎవరి హస్తం ఉన్నదో గుర్తించాలని, వారిపైన కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తాం







**ధాన్యం తూకంలో సందేహాలు ఉండొద్దు**
**అన్నదాతల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం**
**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు వెల్లడి**

**పెద్దపల్లి,నవంబర్10(సూర్యరేఖ)** ఎలాంటి కటింగ్ లేకుండా ధాన్యం కోనుగోలు చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు.పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మడిపల్లి కాలనీ, అంకంపల్లి, మడిపల్లి,ఆషన్నపల్లి,గంగారం,పెద్దంపేట,లక్ష్మీపూర్,పందిళ్ళ ,ఆరేపల్లి గ్రామాల్లో సింగిల్ విండో,ఐకేపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులు,అధికారులతో కలిసి పెద్దపెల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. ప్రధానంగా గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యేకు నాయకులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని,ఎలాంటి కటింగ్ లేకుండా కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తామని అన్నారు.సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తామని, దళారుల చేతిలో మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.కొందరు ప్రతిపక్ష నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, ప్రతి గింజ సన్న వడ్లకు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రం రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు గజవేని సదయ్య,ఎండీ మున్నర్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి,రావి సదానందం మాజీ సర్పంచులు శంకర్ గౌడ్, దేవేందర్ రావు,బంగారు రమేష్,కొత్తూరు మొండయ్య, గాజుల మోహన్ రవి, గోవర్ధన్,మేడి అశోక్,వేమా రెడ్డి, మాదాసి సతీష్,మంద వెంకన్న,ఆకుల చిరంజీవి, రహీమ్, బద్రి,భాస్కర్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల చైతన్యంతో మూఢనమ్మకాల నిర్మూళన

**మూఢ విశ్వాసాలను విడనాడి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం భిగించాలి**
**సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్**





**శివంపేట్,నవంబర్10(సూర్య రేఖ)** మహిళల చైతన్యంతో మూఢనమ్మకాల నిర్మూలన సాధ్యమని సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు తూప్రాన్ సిఐ రంగాకృష్ణ ఆధ్వర్యంలో శివంపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శివంపేట మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో మహిళల రక్షణ-వ్యక్తిత్వ వికాసం-సైన్సు-మూఢనమ్మకాల నిర్మూళన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ.. సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని అన్నారు. దొంగ స్వాములు, భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఆర్థికంగా,సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. బాల్యవివాహాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు.ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్, మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ వెంకట్ స్వామి, భానుచందర్, ఉపాధ్యాయురాలు స్వరూప,పోలీస్ సిబ్బంది అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## సమన్యాయం కోసం సమగ్ర సర్వే


**డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు**



**కామారెడ్డి,నవంబర్10(సూర్యరేఖ)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర సర్వే తో రాష్ట్రంలోని ప్రజలందరికీ సమన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు అన్నారు.కామారెడ్డి జిల్లా ప్రజలు సర్వేకు సహకరించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సర్వేతో సమగ్ర కుటుంబ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ,కులగణన మొదలైన వివరాలతో కూడిన సమగ్ర సర్వేతో సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వర్తింపజేయాలని సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు.సర్వే విషయంలో ప్రజలు ఎలాంటి అనుమానాలకు గురికావలసిన అవసరం లేదని అన్నారు.ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సర్వేకు సహకరించాలని ఆయన జిల్లా ప్రజలను కోరారు.

## ఆధ్యాత్మిక కేంద్రంగా మారనున్న గూడూరు గ్రామం





**శివంపేట్,నవంబర్10(సూర్య రేఖ)** శివంపేట్ మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న శ్రీ దత్త పంచాయతనం, షిరిడి సాయి బాబా దేవాలయం అతి త్వరలో పూర్తి కావస్తుంది.శ్రీ షిరిడీ సాయిబాబా దేవాలయం ప్రాకార నిర్మాణం శిల్పులు చేపట్టారు.అదేవిధంగా సాయిబాబా దేవాలయ సభ మండపం,గురు పీఠం చుట్టూ నిర్మించ తలపెట్టిన గోడ నిర్మాణం అతి త్వరలో ప్రారంభం కానుంది.ప్రతి ఇటుకపై ఓం సాయి రాం అనే నామాన్ని లిఖించి గోడ నిర్మాణానికి ఉపయోగిస్తారు.ఈ సందర్భంగా భక్తులు గతంలో ప్రకటించిన విధంగా తమ శక్తి ననుసరించి షిరిడి సాయి మందిర నిర్మాణాలు ఉపయోగించే ఇటుకలను ఇటుక ఒకింటికి వంద రూపాయలు చొప్పున విరాళాన్ని అందించి భక్తులు స్వయంగా తమ చేతుల మీదుగా ఇటుక నిర్మాణం చేయాలని నిర్వాహకులు కోరారు. శ్రీశ్రీ సాయి బాబా భక్తులు స్తోమత లేని వారు విచ్చేసి దేవాలయ నిర్మాణంలో పాల్గొని తమ చేతుల మీదుగా దేవాలయంలో నిర్మిస్తున్న ఇటుగా గోడలు ఇటుకలు నిర్మించి సాయికృపకు పాత్రులు కావాలని కోరారు. చిరస్థాయిగా నిలిచే ఈ సదావకాశాన్ని సద్వియోగము చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**పాల్గొని చెక్కులు అందజేసిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ**



**కామారెడ్డి,నవంబర్10(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ అన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆదివారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ,ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు.అనంతరం షబ్బీర్ అలీ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేద ప్రజలకు వరం లాంటిదని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిక్నూర్ మండలానికి చెందిన లబ్ధిదారులు 9 మందితోపాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమ్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల రాజిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కైలాస్,శ్రీనివాసరావు,కామారెడ్డి పట్టణ అధ్యక్షులు పండ్లరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో త్వరలోనే కాంగ్రెస్ కొత్త కమిటీలు

**సేవాదళ్ బలోపేతం దిశగా పనిచేస్తా**
**కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు కోటి యుగంధర్**



**రామాయంపేట,నవంబర్10(సూర్య రేఖ)** కాంగ్రెస్ సేవాదళ్ ను బలోపేతం చేసే దిశగా పనిచేస్తానని ఇటీవల కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన కోటి యుగంధర్ అన్నారు.ఆదివారం నాడు ఆయన మాట్లాడుతూ..సేవాదళ్ కు కొత్త ఊపిరి పోసేందుకు అన్ని మండలాల వారీగా కొత్త కమిటీలు వేస్తానన్నారు.ఇటీవలే పాత కమిటీలు రద్దవగా కొత్త వాటిపై కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు.సేవాదళ్ బలోపేతం చేసే లక్ష్యంగా పార్టీని నెత్తిన వేసుకొని పనిచేసే వారికి బాధ్యతలు ఇవ్వనున్నామన్నారు.

# వడ్లు కొనుగోళ్లు వెంటనే ప్రారంభించకుంటే యుద్ధమే

**రైతులను వంచిస్తున్న కాంగ్రెస్ సర్కార్**
**బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**
**శేరిగూడ, మల్ శెట్టిగూడ కల్లాలలో రైతులను కలిసిన బీఆర్ఎస్ నేతలు**
**సోమవారం నుంచి కొనుగోళ్లు ప్రారంభిస్తామని జిల్లా పౌరసరఫరాల అధికారుల హామీ**



**ఇబ్రహీంపట్నం,నవంబర్10(సూర్య రేఖ) :** అన్నధాతలకు అరచేతిలో వైకుంఠం చూపి అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ పార్టీ అడుగడుగునా రైతులను వంచించిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి విమర్శించారు.ఆదివారం ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి శేరిగూడ, మల్ శెట్టిగూడ గ్రామాలలో పర్యటించి వ్యవసాయ కళ్లాల వద్ద రైతులతో మాట్లాడారు.కోతలు మొదలై ఇరవై రోజులు దాటినా కల్లాలవద్దే పడిగాపులు కాస్తున్న రైతులతో వారి ఇబ్బందులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఇరవై రోజులుగా వడ్ల కుప్పల వద్ద ఎండకు ఎండి, వానకు తడుస్తూ రైతులు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను బిఆర్ఎస్ బృందానికి వివరించారు. ఐదు రోజుల క్రితం కొనుగోలు కేంద్రాలు తెరిచినా,ఎప్పటినుంచి కొంటారో చెప్పేవారు కూడా అక్కడ దిక్కులేరని వారు వాపోయారు.ఈ సందర్భంగా రైతులనుద్దేశించి మంచిరెడ్డి మాట్లాడుతూ. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన ప్రతి పనికి ప్రణాళిక, ముందుచూపు ఉండేదని కాంగ్రెస్ కు ఆపని చేతకావడం లేదని చెప్పారు.సీజన్ కు ముందే ఎరువులు,విత్తనాలు సిద్ధం చేసుకోవడం,కోతలకు ముందే కొనుగోలు ప్రణాళికలు తయారు చేసుకోవడం తెలియక సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు.కాంగ్రెస్ పాలకులకు సంపాదన దందాలమీద ఉన్న శ్రద్ధ రైతులపై లేదని ఆయన మండిపడ్డారు.రుణమాఫీ పేరిట 22 లక్షల మంది రైతులకు రూ.17 వేల కోట్లు మాఫీ చేసి,64 లక్షల మంది రైతులకు రూ.పదహారున్నర వేల కోట్లు రైతుబంధు డబ్బులు నిస్సిగ్గుగా ఎగ్గొట్టారని దుయ్యబట్టారు. కౌలు రైతులకు ఎకరాకు రూ.15 వేలు, రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామన్న మాటలు రేవంత్ సర్కార్ మరిచిపోయిందన్నారు.అన్ని పంటలకు క్వింటాలుకు 500 బోనస్ ఇస్తామని ఎన్నికల ముందు చెప్పి ఇప్పుడు మాట మార్చారని దెప్పిపొడిచారన్నారు. జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ గోపికృష్ణకు ఫోన్ చేసి రైతుల కష్టాలను ఆయన వివరించారు. ఇన్ని రోజులైనా ఒక్క గింజ కూడా కొనకపోవడమేమిటని ఆయన ప్రశ్నించారు.సోమవారం నుంచి పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని మేనేజర్ హామీ ఇచ్చారు. లేనట్లయితే రైతులతో బీఆర్ఎస్ చేపట్టే ఉద్యమానికి ప్రభుత్వమే భాధ్యత వహించవలసి ఉంటుందని మంచిరెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి,మున్సిపల్ అధ్యక్షుడు అల్వాల వెంకట్ రెడ్డి,మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ ఆకుల యాదగిరి,రైతుబంధు అధ్యక్షుడు మొద్దు అంజిరెడ్డి, సొసైటీ మాజీ వైస్ ఛైర్మెన్ క్యామ శంకర్,ప్రధాన కార్యదర్శి పొట్టి శ్రీకాంత్,మాజీ సర్పంచులు మల్లేష్ యాదవ్,కాలె గణేష్,మున్సిపల్ కౌన్సిలర్ సంధ్య దయాకర్,రైతు నాయకులు వీరారెడ్డి,మహేందర్,సురేందర్,శ్రీశైలం,మైసయ్య,సుదర్శన్ రెడ్డి,నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 209 మైళ్లకు చేరిన అయ్యప్ప స్వాముల మహా పాదయాత్ర





**అయ్యప్ప ఆశీర్వాదం పుష్కలంగా ఉండాలి..**
**కాటేదాన్ నుంచి శబరిమలకు స్వాముల పాదయాత్ర..**
**కాలినడకన శబరిమల అయ్యప్ప సన్నిధికి..**
**అయ్యప్ప స్వామి ఆశీస్సులతో..**
**సుమారు 36 రోజుల పాటు సాగునున్న యాత్ర..**

**రాజేంద్రనగర్,నవంబర్ 10** మైలార్ దేవులపల్లి డివిజన్ కాటేదాన్ ప్రాంతానికి చెందిన అయ్యప్ప స్వాములు మణికంఠ హిల్స్ లోని అయ్యప్ప దేవాలయంలో దీక్ష స్వీకరించారు.అనంతరం కాటేదాన్ అయ్యప్ప దేవాలయం నుండి ఈనెల 3వ తేదీ నుంచి భక్తిమార్గంలో బహుదూర ప్రయాణం చేస్తూ శబరిమల అయ్యప్ప సన్నిధికి రాజేంద్రనగర్ సర్కిల్ కాటేదాన్ వాసులు శబరిమలైకి మహా పాదయాత్రకు బయలుదేరారు. ఆదివారం అయ్యప్ప స్వాములు కర్నూల్ సూర్య భగవాన్ టెంపుల్ కి చేరుకున్నారు.210 మంది స్వాములు ప్రారంభించిన మహా పాదయాత్ర 209 కిలోమీటర్లు చేరుకుంది. ఓ వైపు ఆధ్యాత్మిక భావన,మరో వైపు ఆరోగ్యం రెండింటితో మనసుకు ప్రశాంతత కోసం అయ్యప్ప భక్తులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలను దాటుకుంటూ 1177 కి.మీ దూరంలో ఉన్న శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు మహాపాదయాత్ర చేస్తున్నారు. ఈ సందర్భంగా సాములు మాట్లాడుతూ... పాదయాత్రగా వెళ్లడం మా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీర్వాదాలు అందరికీ ఉండాలని కోరారు. సుమారు 1177 కిలో మీటర్ల పాదయాత్ర 35 రోజుల పాటు కొనసాగుతుందన్నారు. రోజుకు సుమారు 30 నుంచి 35 కిలో మీటర్లు నడుస్తామన్నారు. బాన్సువాడ గురు స్వాములు వినయ్ కుమార్,వసంత కుమార్ ఆధ్వర్యంలో పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ప్రతీయేటా బాన్సువాడ నుంచి భారీగా అయ్యప్ప స్వాములు పాదయాత్రగా వెళతారన్నారు. కాటేదాన్ అయ్యప్ప దేవాలయం నుంచి 15 మంది స్వాములు పాదయాత్ర ద్వారా శబరిమలకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 9 వ తేదీన శబరిమల చేరుకుంటామని గురుస్వాములు తెలిపారు.ఈ పాదయాత్రలో అయ్యప్ప స్వాములు వెంకటేష్ సాగర్, సురేందర్ రెడ్డి, కొండల్, రమేష్, కిషోర్,ప్రవీణ్ రెడ్డి, వేణుగోపాల్,వీరయ్య తదితరులు ఉన్నారు.

**ఉదయం 20 కిలో మీటర్లు..సాయంత్రం 15 కిలో మీటర్లు..**

పాదయాత్రలో స్వాములు ప్రతి రోజు సుమారు 35 కిలో మీటర్ల మేర వారి నడక సాగిస్తారు.గురుస్వామి మార్గనిర్దేశాలను అనుసరిస్తూ ఉదయం 20 కిలోమీటర్లు, సాయంత్రం 15 కిలోమీటర్ల మేర యాత్ర సాగుతుంది. మిగతా సమయంలో వారు మార్గమధ్యంలో వచ్చే ఆలయాలు,మందిరాల్లో సేదతీరుతారు.

**మరిచిపోలేని అనుభూతి..**

మహాపాదయాత్రకు సంకల్పించి ముందుకు సాగుతున్న.ఇది మరిచిపోలేని అనుభూతి. మొదటి సారి మహా పాదయాత్ర చేసినప్పుడు కలిగిన సంతోషం మాటల్లో చెప్పలేనిది.అదే సంతోషంతో యాత్రకు సిద్ధమయ్యా.ఈ నెల 3న ప్రారంభమైన మా యాత్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూల్ వరకు చేరుకుంది.యాత్రలో అయ్యప్ప నామస్మరణ చేస్తూ ముందుకు సాగుతున్నం.ఎండపల్లి నర్సిరెడ్డి గురుస్వామి కాటేదాన్

# సగర పేద విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర సగర యువజన సంఘం ఆధ్వర్యంలో అండగా ఉంటాం

**విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీలో మర్క సురేష్ సగర, నవీన సగర దంపతులు**

**రామాయంపేట నవంబర్ 10 (సూర్య రేఖ)** తెలంగాణ రాష్ట్ర సగర యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క నిరుపేద స్కూల్ విద్యార్థిలకి స్కూల్ బ్యాగ్ లను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని సగర యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు మర్క సురేష్ సగర, నవీన సగర దంపతులు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సగర రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వగ్గు శ్రీకాంత్ సగర ఆధ్వర్యంలో అక్కన్నపేట గ్రామంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా సగర యువజన విభాగం కార్యదర్శి శ్రీకాంత్ (చింటు)సగర, అక్కన్నపేట గ్రామ సగర సంఘం అధ్యక్షులు వగ్గు కృష్ణ సగర, సగర సంఘం సభ్యులు కుమార్ సగర, రమేష్ సగర,శ్రీను సగర,పనీకర్ సగర,స్వామి సగర, యాదగిరి సగర, నాగరాజు సగర,కృష్ణ సగర, సాయి సగర, రాజేష్ సగర,సగర సంఘం సభ్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## శివంపేట మండల సీనియర్ జర్నలిస్టు ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా అబ్దుల్ అజీజ్




**శివంపేట్,నవంబర్10(సూర్యరేఖ)** శివంపేట్ మండల కేంద్రంలో యధావిధిగా కొనసాగుతుందని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి,సీనియర్ జర్నలిస్ట్ అబ్దుల్ అజీజ్,గోవింద్ చారి పేర్కొన్నారు.శివంపేట మండల సీనియర్ జర్నలిస్టు ప్రెస్ క్లబ్ సమావేశంలో భాగంగా కొందరు ప్రెస్ క్లబ్ సభ్యులు క్రమశిక్షణ చర్యలు పాల్పడుతున్న నేపథ్యంలో రిపోర్టర్ వృత్తికి చెడు పేరు తీసుకొస్తుండడంతో ప్రెస్ క్లబ్ నుంచి కొందరు సభ్యులను ప్రెస్ క్లబ్ మెజార్టీ సభ్యుల కోరిక మేరకు ప్రెస్ క్లబ్ లో నుంచి తొలగిస్తూ తీర్మానం చేశారు.తొలగించిన వారిలో బాసంపల్లి నర్సింలుగౌడ్,రాజుపేట నగేష్,ఖదీర్, పద్మ చారి,బాలు నాయక్,రాజపేట శ్రీకాంత్,ప్రవీణ్,కొంతాన్ పల్లి సత్యనారాయణ,కొండ సంపత్,వీరికి సీనియర్ ప్రెస్ క్లబ్ తో ఎలాంటి సంబంధం లేదు.కాగా ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అన్నారు. యధావిధిగా కొనసాగే ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా అబ్దుల్ అజీజ్,ప్రధాన కార్యదర్శిగా వడ్ల గోవింద్ చారి,ఉపాధ్యక్షులుగా సానే ఆనంద్,కోశాధికారిగా షబ్బీర్,సలహాదారునిగా గణేష్ కార్యవర్గ సభ్యులుగా దొడ్ల సంతోష్,శెట్టిపల్లి వెంకటేష్,పబ్బ సందీప్ ఉన్నారు.

## అక్కన్నపేటలో సగర విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ




**రామాయంపేట నవంబర్ 10 (సూర్య రేఖ)** తెలంగాణ రాష్ట్ర సగర యువజన సంఘం ఆధ్వర్యంలో సగర పేద విద్యార్థులకు అండగా ఉంటామని సగర యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు మర్క సురేష్ సగర – నవీన సగర దంపతులు అన్నారు.రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క నిరుపేద స్కూల్ విద్యార్థిలకు స్కూల్ బ్యాగ్ లను పంపిణీ కార్యక్రమాన్ని సగర యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు మర్క సురేష్ సగర, నవీన సగర దంపతులు చేపట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సగర రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వగ్గు శ్రీకాంత్ సగర ఆధ్వర్యంలో ఆదివారం అక్కన్నపేట గ్రామంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా సగర యువజన విభాగం కార్యదర్శి శ్రీకాంత్ (చింటు) సగర,అక్కన్నపేట గ్రామ సగర సంఘం అధ్యక్షులు వగ్గు కృష్ణ సగర,సగర సంఘం సభ్యులు కుమార్ సగర,రమేష్ సగర,శ్రీను సగర,పనీకర్ సగర, స్వామి సగర,యాదగిరి సగర,నాగరాజు సగర,కృష్ణ సగర,సాయి సగర,రాజేష్ సగర,సగర సంఘం సభ్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ తల్లిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్న రంగారెడ్డి జిల్లా నూతన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామ్ కుమార్



**ఆంధోల్,నవంబర్10(సూర్యరేఖ)** మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని ఏడుపాయల దుర్గా భవాని మాత ఆలయంను రంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంకుమార్ ఆదివారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారికి ఆలయ సిబ్బంది ఘనంగా స్వాగతించి శాలువాతో సత్కరించారు.అనంతరం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఆయన వెంట కాంట్రాక్టర్ శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ రాయికోడ్ మండల ఉపాధ్యక్షుడు శేఖర్ ముదిరాజ్,సిరూర్ మ్యాచ్యూరి శివరాజ్,రాయికోడ్ మండల కాంగ్రెస్ నాయకులు విట్టల్ రెడ్డి,కుసునూర్ రమేష్ రెడ్డి,జంబ్గి శ్రీకాంత్,హస్నాబాద్ సురేష్, నవీన్, బి.దత్తు,గౌని నవీన్ ఉన్నారు.

## రామయంపేటలో రెండవ రోజు కొనసాగిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే..



**రామాయంపేట,నవంబర్10(సూర్యరేఖ)** రామాయంపేటలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే రామాయంపేట మున్సిపల్ పట్టణంలో 12 వార్డులలో 28 ఎన్యుమరేటర్ల ఆధ్వర్యంలో చురుకుగా కొనసాగుతుంది.ఈ సర్వేను రామయంపేట మున్సిపల్ కమిషనర్ ఎం.దేవేందర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు.ఎలాంటి తప్పిదాలు లేకుండా సర్వే కొనసాగుతుందని మున్సిపల్ కమిషనర్ వెల్లడించారు. తప్పిదాలు లేకుండా సర్వే కొనసాగించాలని ఎనిమీయురేటర్లకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దేవేందర్ తో పాటు సూపర్వైజర్లు శ్రీధర్ రెడ్డి,కవితా,రాజు,కాలేరు ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.



# రామ్ గోపాల్ వర్మ మేనకోడలు పెళ్లిలో సందడి చేసిన విజయ్ దేవరకొండ, రష్మిక

టాలీవుడ్ వివాదాస్పద దర్శకుడు రాంగోపాల్ వర్మ మేనకోడలు పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. వర్మ మేనకోడలు సినీ నిర్మాత, ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ శ్రావ్య వర్మ, బ్యాడ్మింటన్ ప్లేయర్ కిదాంబి శ్రీకాంత్‌ల పెళ్లి అంగరంగ వైభవంగా జరిగింది. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ రిసార్ట్ వేదికగా జరిగిన ఈ వివాహ వేడుకకు ఇరు కుటుంబ సభ్యులతో పాటు బంధువులు, స్నేహితులు, పలువురు సినీ ప్రముఖులు వచ్చి సందడి చేశారు. ఇక ఇదే వేడుకకు విజయ్ దేవరకొండ అతడి ఫ్యామిలీతో రాగా.. నేషనల్ క్రష్ రష్మిక మందన్నా పెళ్లికి వచ్చి సందడి చేసింది. ఇంకా వీరే కాకుండా.. కల్కి దర్శకుడు నాగ్ అశ్విన్, కీర్తి సురేష్, వంశీ పైడిపల్లి, యాంకర్ సుమ తదితరులు హాజరయ్యారు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. కాగా సెలబ్రిటీ ఫ్యాషన్ డిజైనర్ గా శ్రావ్య వర్మకు ఇండస్ట్రీలో మంచి గుర్తింపు ఉంది. టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండతో పాటు అక్కినేని నాగార్జున, పంజా వైష్ణవ్ తేజ్, విక్రమ్ తదితర హీరోలకు కాస్ట్యూమ్ డిజైనర్‌గా వ్యవహారించింది శ్రావ్య వర్మ.

## 'కుబేర' ఫస్ట్ గ్లింప్స్‌కి డేట్ ఫిక్సయింది

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ కింగ్ నాగార్జున నేషనల్ అవార్డ్-విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటోన్న హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియన్ మూవీ 'కుబేర' ఈ క్రేజీ ఎంటర్‌టైనర్‌లో రష్మిక మందన్న కూడా కీలక పాత్రలో నటిస్తోంది. మూడు పాత్రలను వేర్వేరు వీడియోలు, పోస్టర్ల ద్వారా మేకర్స్ పరిచయం చేశారు. ధనుష్, నాగార్జున, రష్మిక మందన్న క్యారెక్టర్ బ్యాక్ డ్రాప్స్‌ని క్రియేటివ్‌గా ప్రజెంట్ చేసిన దీపావళి స్పెషల్ పోస్టర్ ట్రెమండస్ రెస్పాన్స్‌ను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీ ఫస్ట్ గ్లింప్స్‌ని విడుదల చేయబోతున్నట్లుగా తెలుపుతూ.. ఆ విడుదలకు సంబంధించిన తేదీని కూడా మేకర్స్ రివీల్ చేశారు. శేఖర్ కమ్ముల 'కుబేర'లో రష్మిక సరికొత్త స్పార్క్‌ని చూడటానికి గెట్ రెడీ అన్నట్లుగా ఓ పోస్టర్ వదిలారు. ఈ కొత్త పోస్టర్‌లో ముంబై మహాసముద్రం బ్యాక్ డ్రాప్‌లో అందమైన చిరునవ్వుతో రష్మిక కనిపించారు. సింపుల్ అండ్ గ్రౌండెడ్ లైఫ్ గడుపుతుందని ఆమె లుక్ సూచిస్తుంది. ప్రతి పోస్టర్ ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇక ఈ నెల 15న 'కుబేర' ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేసేందుకు రెడీ అయినట్లుగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ %యూ%, అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్స్ పై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు హై బడ్జెట్, అత్యున్నత నిర్మాణ విలువలతో భారీ స్థాయిలో ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో జిమ్ సర్భ్ ఓ కీలక పాత్రను పోషిస్తున్నారు. ఈ మల్టీ లింగ్వెల్ ప్రాజెక్ట్ తమిళం, తెలుగు, హిందీ, కన్నడ, మలయాళంలో రూపొందిస్తున్నారు.




## డ్యాన్సింగ్ క్వీన్ వచ్చేసింది


**'పుష్ప 2' నుంచి శ్రీలీల ఫస్ట్ లుక్ రిలీజ్**

టాలీవుడ్ స్టార్ దర్శకుడు సుకుమార్, ఐకానిక్ స్టార్ అల్లు అర్జున్ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'పుష్ప ది రూల్' ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ పుష్ప సినిమాకు సీక్వెల్‌గా వస్తుంది. రష్మిక మందాన్న కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో స్పెషల్ సాంగ్ తప్ప మిగతా షూటింగ్ కంప్లీట్ చేసుకున్న విషయం తెలిసిందే. అయితే తాజాగా ఈ స్పెషల్ సాంగ్ షూట్ కూడా అయిపోయినట్లు తెలుస్తుంది. టాలీవుడ్ నటి శ్రీలీలను ఈ సాంగ్ కోసం తీసుకున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఇదే వార్త ఇప్పుడు నిజం అయ్యింది. పుష్ప 2లో స్పెషల్ సాంగ్ చేస్తుంది శ్రీలీల. తాజాగా ఈ మూవీలో శ్రీలీల స్పెషల్ సాంగ్ చేస్తున్నట్లు కొత్త పోస్టర్‌ను వదిలారు మేకర్స్. కిస్సిక్ అనే స్పెషల్ సాంగ్‌లో శ్రీలీల చేయబోతుండగా.. థియేటర్లు దద్దరిల్లిపోవడం గ్యారెంటీ అని తెలుస్తుంది.



## విడుదల తేదీ ప్రకటించిన వివేక్ అగ్నిహోత్రి 'ది దిల్లీ ఫైల్స్'




'ది కశ్మీర్ ఫైల్స్' సినిమాతో సంచలన దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు బాలీవుడ్ దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి. ఈ కశ్మీర్ పండిట్‌ల నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం సంచలన విజయం అందుకోవడమే కాకుండా విమర్శల పాలు కూడా అయ్యింది. అయితే ఈ సినిమా అనంతరం వివేక్ అగ్నిహోత్రి దర్శకత్వంలో వచ్చిన మరో చిత్రం ది వాక్సిన్ వార్. భారీ అంచనాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అందుకుంది. అయితే ఈ సినిమా అనంతరం చాలా రోజుల తర్వాత మరో సినిమాను ప్రకటించాడు వివేక్. ఆయన దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'ది దిల్లీ ఫైల్స్'. 'ది బెంగాల్ ఛాప్టర్' అనేది ఉపశీర్షిక. ఈ సినిమాను 'ది కశ్మీర్ ఫైల్స్' నిర్మించిన టాలీవుడ్ బ్యానర్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకంపై అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ విడుదల తేదీని మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమాను ఆగష్టు 15న ఇండిపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. మరోవైపు ఈ సినిమాను రెండు భాగాలుగా విడుదల చేయబోతున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. ఇదిలావుంటే ఈ సినిమాపై నెటిజన్లు ప్రాపగండా మూవీ అంటూ కామెంట్లు పెడుతున్నారు. బెంగాల్ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ ఎలక్షన్ ప్లాన్ అని కామెంట్లు చేస్తున్నాయి.

# పవన్ ఫ్యాన్స్‌కి బిగ్ సర్ప్రైజ్.. ఓజీ అప్డేట్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పూర్తిగా పాలిటిక్స్‌లోకి ఎంటర్ కావడంతో ఆయన ప్రస్తుతం చేస్తున్న సినిమాలు ఆలస్యం అవుతూ వస్తున్నాయి. కాగా ఆయన 2020లో 'హరిహర వీరమల్లు', 2021లో 'ఉస్తాద్ భగత్ సింగ్', 2022లో 'ఓజీ' సినిమాలు ప్రారంభించిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాల రిలీజ్ కాస్త ఆలస్యమైనా.. ప్రారంభించిన వరుసలోనే రిలీజ్ ఉంటుందనుకున్నారు. కానీ.. ఇప్పుడు పరిస్థితి తారుమారైంది. దీంతో కొంతమంది పవన్ ఫ్యాన్స్ కూడా సంతోష పడుతున్నారు. ఇంతకీ ఏమైందంటే.. పవన్ కళ్యాణ్-సుజీత్ కాంబోలో తెరకెక్కుతున్న చిత్రం 'ఓజీ'. ఇది పవన్ సైన్ చేసిన ఆఖరి సినిమా అయినా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటూ దూసుకుపోతుంది. ఇక అన్నిటికంటే ముందే స్టార్ట్ అయినా 'హరిహర వీరమల్లు' కాస్త నిదానంగా నడుస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో 'హరిహర వీరమల్లు' కన్నా ముందే 'ఓజీ'ని రిలీజ్ చేయనున్నట్లు సమాచారం. యంగ్ అండ్ డైనమిక్ డైరెక్టర్ సుజీత్ పై ఎంతో కాన్ఫిడెంట్ గా ఉన్నారు పీకే ఫ్యాన్స్. దీంతో మేమంతా 'ఓజీ' కోసమే వెయిట్ చేస్తున్నామని చెబుతున్నారు. ఇక 'హరిహర వీరమల్లు' విషయానికొస్తే.. పీరియాడికల్ యాక్షన్ అడ్వెంచర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో నిధి అగర్వాల్ కథానాయిక. తొలుత ఈ చిత్రానికి క్రిష్ దర్శకుడిగా 60 శాతానికి పైగా సినిమాను పూర్తి చేయగా ఆయన పర్యవేక్షణలో నిర్మాత రత్నం కుమారుడు , డైరెక్టర్ జ్యోతి కృష్ణ మిగతా షూటింగ్‌ను పూర్తి చేయనున్నాడు. అనుపమ్ ఖేర్, బాబీ దేవోల్, విక్రమ్‌సింగ్ విర్క్, నోర ఫతేహి, నర్గీస్ ఫక్రీ, సచిన్ ఖేడ్కర్, జిషుసేన్ గుప్తా. దాలిప్ తాహిల్ కీలక పాత్రధారులు. ఎ.దయాకరరావు, ఏ.ఎం రత్నం సంయుక్తంగా మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ 'హరి హర వీర మల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' సినిమాను ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, మలయాళం, హిందీ మరియు కన్నడ భాషల్లో మార్చి విడుదలపై అనుమానం నెలకొంది. ఇక 'ఉస్తాద్ భగత్ సింగ్' మరింత ఆలస్యం కానున్నట్లు తెలుస్తోంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI Title -Code :TELTEL 12276 Cell No.9397303326,